ఉద్యోగ అవకాశములు
గ్రామీణ ప్రాంతీయ పత్రికలలో ఉచిత శిక్షణ
పత్రికా సంబంధిత అన్ని రకాల పత్రికలు తెలుగులో POSTAL బ్యాచ్ ఉచిత శిక్షణ.
ఫీజు రు. 50, 37, BC లకు 200
విద్యార్హత: 7th PASS, SSC, INTER, MATRIC, HSC, PUC, SSLC, INTER, DEGREE, ITI PASS లేదా FAIL. స్త్రీ, పురుషులు అర్హులు.
కంప్యూటర్ నేర్చుకోవాలనుకునే వారు, ప్రైవేట్ కాను, DRAWING MASTERS, TRACERS, ARTISTS నా నిలకడ గా (100%) పాస్ అయ్యేదాకా. 5.S.C., INTER FAIL అయి బాధపడుతున్నవారికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగము. శిక్షణలోకి వచ్చిన వారికి ప్రింటెడ్ బుక్స్, పర్సనల్ ఇన్‌స్ట్రక్షన్ ఇస్తాము. శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్ కూడా ఇవ్వబడును. అర్హతగల వారికి ఉద్యోగ అవకాశములు కలవు. వివరములకు రూ 5/- MO పంపగలరు. — PRINCIPAL
S.V.T.A.T. COLLEGE
POST BOX No. 30 CHILAKALURIPET - 522 616

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు సోమవారం 23-1-89 సంపుటం: 75 సంచిక: 293 పుటలు: 8 వెల: రు. 1.10 పైసలు

భగవంతునికి, భక్తునికి, అనుసంధానమైనది!
అంబికా
AMBICA DURBAR DATHI
దర్బార్ బత్తి
M.F.R.S: అంబికా కెమికల్ ప్రోడక్ట్స్
కుమారపేట * ఏలూరు - (A.P.)

తమిళనాట కరుణోదయం

మద్రాసు, జనవరి 22 :

శ్రీ కరుణానిధి నాయకత్వంలోని ద్రవిడ మున్నేట్ర కజగం డి.ఎం.కె పార్టీ పన్నెండేళ్ల తర్వాత తమిళ సింహాసనాన్ని అదిష్ఠిస్తున్నది.

తమిళనాడు శాసన సభను ఆదివారం కౌంటింగ్ ప్రారంభమయి నప్పటి నుండి డి. ఎం. కె.కు చాలా స్థానాలలో ఆధిక్యత లభించింది.

ఓ ఏడాదిలోపు పార్లమెంటు ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా ఈ ఎన్నికలకు విశేష ప్రాధాన్యత, ప్రచారం లభించాయి.

అంతేకాక కాంగ్రెస్ (ఐ) కూడా సర్వ శక్తులూ సమీకరించి రంగంలో దిగడంతో, ఈ పార్టీని ఏ విధంగా కూడా, ఎక్కడా కూడా అధికారంలోకి రానీయ కూడదన్న ఏకైక లక్ష్యంతో కృషి చేస్తున్న ప్రతిపక్షాలు దాదాపుగా అన్నీ డి. ఎం. కె. పక్షాన నిలిచాయి.

కాంగ్రెస్ (ఐ) తమిళనాడులో గెలిస్తే పార్లమెంటుకు మధ్యంతర ఎన్నికలు జరిగే అవకాశముందని ఊహాగానాలు కూడా పెద్దవిత్తున చెలరేగాయి.

ఎమ్.జి.రామచంద్రన్ మరణానంతరం ముఠాల కుమ్ములాటలతో అయన పార్టీ చీలికలు పీలికలవడమేగాక, పరస్పరం దుమ్మెత్తిని పోసుకుంటూ జనాలదృష్టిలో పలచబడి పోవడంలో ఒకటే అర్థంగా ఈ పరిణామాలను బట్టి తెలుస్తున్నది. చీటికి మాటికి పదవుల కోసం కొట్లాడుకునే వాడుగాకాక, నిర్ణయాల కోసం అధిష్టాన వర్గాల మీద ఆధారపడే వాడు గాక తమవాళ్లే ఉండి సుస్థిర ప్రభుత్వాన్ని అందించే సామర్థ్యాన్ని వారు డి.ఎం.కె.లో చూసు కున్నట్లుగా ఈ పరిణామాలు సూచిస్తున్నాయి.

తమిళనాడు శాసనసభకు శనివారం జరిగిన ఎన్నికల్లో డి.ఎమ్.కె ముందడుగు వేసింది. అ తదుపరి కాంగ్రెస్, ఎ.ఐ.ఎ.డి.ఎమ్.కె జయలలిత వర్గం వరుసలో ఉన్నాయి.

మొదటి స్థానం డి. ఎమ్. కె. దే

తమిళనాడులో మొదటి ఎన్నికం పలితం డి. ఎమ్. కె. కు దక్కింది. మదురై జిల్లాలోని కుంబంనియోజక వర్గంలో డి. ఎమ్. కె. అభ్యర్థి శ్రీ ఇ. రామకృష్ణన్ తన సమీప జయలలిత వర్గం అభ్యర్థి శ్రీఆర్.టి. గోపాలన్‌పై 5,385 ఓట్ల తేడాతో విజయం సాధించాడు.

మద్రాసు నగరంలో ఒక్క స్థానం ఓట్లను కూడా డి.ఎం.కె నునాయాసంగా ఆకర్షించింది.

ఈ ఎన్నికల్లో తమ ముందు నిలబడిన వారిలో ఓటమి చూసిన వారి

జయమా! అపజయమా!

గుమ్మనే...

మినహా మిగిలిన అన్ని స్థానాలలో డి. ఎమ్.కె. అగ్రస్థానాలలో ఉంది.

తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. కె. మూపనార్ తమ సమీప డి.ఎమ్.కె ప్రత్యర్థి శ్రీ ఎస్. కళ్యాణ సుందరంపై 15 వందల ఓట్ల ఆధిక్యతతో విజయంసాధించాడు. పల్లపేట్ నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎ.ఏకాంబరరెడ్డి ఎన్నికయ్యాడు. అయన తమ సమీప డానికివర్గంఅభ్యర్థి శ్రీ ఇ.ఎస్.స్వామినాథన్‌పై 5,432 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు.

మన్నార్‌గుడి నియోజకవర్గం నుండి డి.ఎమ్.కె. అభ్యర్థి శ్రీ కె.రామచంద్రన్ నన్నిలాం నియోజకవర్గం నుండి ఇదే పార్టీకి చెందిన శ్రీ పజిపురతన్ ఎన్నికయ్యాడు.

తమిళనాడు ఎన్నికల్లో 69.06 శాతం ఓట్లు పోలయ్యాయని ఆదివారం విడుదల చేసిన ఒక నివేదికవల్ల తెలుస్తోంది. జిల్లాల వారీగా పుదుకోట్టయ్ జిల్లాలో అత్యధికంగా 77 శాతం ఓట్లు పడగా, సేలమ్ జిల్లాలో 60.87 శాతం ఓట్లు పోలయ్యాయి. పెరంబలూరు నియోజక వర్గంలో అత్యధికంగా 84 శాతం ఓట్లు పడ్డాయి.

నగరంలోని హార్బర్ నియోజకవర్గం నుండి ద్రవిడ మున్నేట్ర కజగమ్ (డి ఎమ్ కె) అధ్యక్షుడు శ్రీ కరుణానిధి ఎన్నికయ్యాడు. అయన

ప్రచార'మూపే'తప్ప...

తన సమీప ఐ యు ఎమ్ ఎల్ (సమాద్) వర్గం అభ్యర్థి శ్రీ కె. ఎ. వాహబ్‌పై విజయం సాధించాడు.

ఏ ఐ ఎడి ఎమ్ కె జయలలితవర్గం నాయకురాలు కుమారి జయలలిత బోదినాయ్ కనూర్ నియోజకవర్గం నుండి డి ఎమ్ కే ప్రత్యర్థి శ్రీ పళని మనోహరన్ పైవిజయం సాధించాడు.

అందివట్టి నియోజకవర్గంలో శ్రీమతి జానకీ రామచంద్రన్, తిరువయ్యారు నియోజకవర్గంలో టి. ఎమ్. ఎమ్. అభ్యర్థి శ్రీ శివాజీ గణేశన్ ఇంకా వెనుకబడి ఉన్నారని సమాచారం అందింది.

విలవంకోడ్ నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎమ్.సుందర దాస్ ఎంపికయ్యారు.

కేంద్రమంత్రి శ్రీ అరుణాచలం, టి.ఎన్.సి.నిఉపాధ్యక్షుడు శ్రీఎస్.ఎన్. వి. విట్టన్, కార్యదర్శి శ్రీ తండి వనమ్ రామమూర్తి వెనుకబడి ఉన్నారు

ఏర్కాడ్ నియోజక వర్గం నుండి జయలలితవర్గం అభ్యర్థి శ్రీ సి. పెరుమాళ్ ఎన్నికయ్యాడు. అయన తమ సమీప డి.ఎమ్.కె అభ్యర్థి శ్రీమతి వి. వంకాడిపై విజయం సాధించాడు.

లాల్‌గుడి నియోజకవర్గం నుండి డి ఎమ్ కె అభ్యర్థి శ్రీ కె. ఎన్. నెహ్రూ సమీప జయలలిత వర్గం అభ్యర్థిపై 23,188 ఓట్లు ఆధిక్యతతో విజయలక్ష్మిని వరించాడు.

ఆడపడుచు ఆర్తనాదం వినపడ్డం లేదా!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 22:

ఆడబడుచుల అభ్యున్నతిపై పరంపరలుగా ఉపన్యాసాలుచెప్తున్న తెలుగు దేశం ప్రభుత్వ నాయకులు ఆడబడుచు శ్రీమతి రత్నకుమారి ఆర్తనాదాన్ని వినిపించుకోకుండా మూర్ఖత్వంతో వ్యవహరిస్తున్నారని హృదయం [illegible] తెలియజేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా పొలిటికల్ స్థాయిలో సత్యాగ్రహ దీక్షమాన్ని ఉధృతం చేస్తామని పి.సి.సి.(ఐ) అధ్యక్షుడు శ్రీ ఎన్. జనార్దన రెడ్డి హెచ్చరించాడు.

ఆదివారం సాయంత్రం ఆయన పత్రికావిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్(ఐ) కార్యకర్తలపై వేధింపు చర్యలను నిలుపుదల చేయాలని రగంహత్యపై సిబిఐ దర్యాప్తు జరిపించాలని శ్రీమతి రత్నకుమారి చేస్తున్న నిరాహారదీక్ష పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు మౌనం వహిస్తున్నదని ప్రభుత్వవైఖరిని ప్రజలకు తెలియచెప్పడానికి నిరవధిక నిరాహారదీక్షలను పెద్దఎత్తున నిర్వహించాలని తమ పార్టీ నిర్ణయించిందని ఆయన చెప్పాడు.

ప్రజలనుంచి నైతిక ఒత్తిడి తీసుకురావడానికి ఈ సత్యాగ్రహాలనుగాంధేయ మార్గంలో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పాడు.

కాంగ్రెసు(ఐ) కార్యకర్తల వేధింపు విషయంపై తాను ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావుకు లేఖరాస్తే [illegible] కారంలో రాజకీయ ప్రయోజనాలు పొందడానికి [illegible] శ్రీ గ్రిహాలు చేస్తున్నారని తనకు శ్రీ ఎన్టీఆర్ సమాధా[illegible]చ్చారని ఆయన తెలిపాడు.

శ్రీమతి రత్నకుమారి తాను చేస్తున్న నిరాహార దీక్ష కొనసాగింపు విషయం పినిసి (ఐ) నిర్ణయంపై ఆధారపడి వున్నదని చేసిన ప్రకటనను శ్రీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా తాను పరిస్థితిని అధ్యయనం చేసే వరకు నిరాహారదీక్షను కొనసాగించమని తాను శ్రీమతి రత్నకుమారికి సలహా ఇచ్చానని ఆయన తెలిపాడు.

శ్రీమతి రత్నకుమారి నిరాహారదీక్ష కాంగ్రెస్(ఐ) నాయకులకు నైతిక బలం చేకూర్చుతుందని కొండ కాంగ్రెస్(ఐ)నాయకులు, కార్యకర్తలు కూడా తనకు చెప్పారని ఆయన అన్నాడు.

తెలుగుదేశం ప్రభుత్వం హత్యా రాజకీయాలకు నిరసనగాను, కాంగ్రెస్ (ఐ) పార్టీ డిమాండ్లను ఆమోదించే వరకు ప్రజా ఉద్యమం తీసుకు రావాలని కాంగ్రెస్ (ఐ) సీనియర్ నాయకులు ఈరోజు గాంధీ భవన్‌లో జరిగిన సమావేశంలో సంకల్పించారని ఆయన [illegible]

శ్రీమతి రత్నకుమారిపై [illegible] రాత్రి కి చర్యతీసుకోవడం [illegible] ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిచ్చిందని సీనియర్ నాయకులు ఈ సమావేశంలో భావించారని ఆయన తెలిపారు.

రాజీనామాలతో నిర్ణయం?

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాదు, జనవరి 22:

శ్రీ వంగనీటి మోహనరంగా హత్య విషయమై సిబిఐ దర్యాప్తును ప్రధాన మంత్రి ఆదేశించకపోవటంపట్ల తీవ్ర నిరసన తెలియజేస్తూ కాంగ్రెస్‌పార్టీలోని ఒకవర్గం శాసనసభ్యులు తమ రాజీనామా పత్రాలను నేరుగా సభాపతికే అందజేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. రేపు పాయంకాలం జరుగనున్న కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశంలో వారు తమ నిర్ణయాన్ని శ్రీ ఎం. జాగారెడ్డికి, శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డికి తెలియజేయవచ్చని అనుకుంటున్నారు.

శ్రీరంగా హత్యానంతరం, అతర్వాత శ్రీమతి రత్నకుమారి నిరాహారదీక్షకు పూనుకున్న తర్వాత నెలకొన్న రాజకీయ వాతావరణాన్ని రేపటి సమావేశంలో చర్చిస్తారు. ఇదే సమయంలో గత సమావేశంలో తాము సమర్పించిన రాజీనామాలను ప్రధానమంత్రికి సమర్పించారా లేదా అనే విషయాన్ని వారు శ్రీజనార్దనరెడ్డిని ప్రశ్నిస్తారనీ, ఈ విషయాన్ని అటో ఇటో తేల్చాలని పట్టుబడతారని కొందరు శాసనసభ్యులు తెలిపారు.

ఒక శాసనసభ్యుడు దాదుణంగా హత్య చేయబడితే ఇంతవరకు సిబిఐ దర్యాప్తును ఆదేశించక పోవటం శోచనీయమనీ, హత్యానంతర సంఘటనలను పురస్కరించుకొని తెదేపా ప్రభుత్వం కాంగ్రెస్ వారిపై అక్రమకేసుల్ని మోపి అరెస్టు చేస్తున్నా కేంద్రప్రభుత్వం వహించటం సబబుగా లేదని వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవల ఎర్రగుంట్ల వద్ద శ్రీమైసూరారెడ్డిపై, అహోబిలం వద్ద శ్రీజి. ప్రతాపరెడ్డిపై జరిగిన దాడులను గూర్చి చర్చించి ప్రభుత్వవైఖల్యంపై రేపటి సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదింపవచ్చు.

ఇదిఇలా వుండగా శ్రీమతి రత్నకుమారిని ఆసుపత్రికి తరలించిన విషయం కాంగ్రెస్ శాసన సభ్యులు, నాయకులు వ్యాఖ్యానించేందుకు తటపటాయిస్తున్నారు. ఆసుపత్రి తరలింపు వెనుక హైకోర్టు ఆదేశముండటమే దీనికి కారణం.

ఇది నేషనల్ ఫ్రంట్ విజయానికి నాంది

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాదు, జనవరి .

తమిళనాడు ఎన్నికలలో ద్రవిడ మున్నేట్రకజగం అఖండ [illegible]నికి చేయబడ్డ ఉండటాన్ని పరిశీలిస్తే దేశ రాజకీయాల్లో కాంగ్రెసు (ఐ) అవినీతి పాలనకు ఇకముందు ప్రజలు సమాధి కట్టనున్నారనేది స్పష్టంగా కనిపిస్తోందని రాష్ట్ర అటవీశాఖమంత్రి శ్రీ గాలిముద్దు కృష్ణమనాయుడు వ్యాఖ్యానించారు.

ఆదివారంనాడు విడుదల చేసిన ఒక [illegible]తికా ప్రకటనలో శ్రీ నాయుడు పై విధంగా వ్యాఖ్యానించ[illegible] డి.ఎం.కె విజయం రానున్న ఎ[illegible]లో నేషనల్ ఫ్రంట్ విజయానికి నాం[illegible]కానున్నదని త్వరలోనే దేశ రాజకీయాలలో సరికొత్త పరిణామాలకు దోహదకారి కాగలదని ఆయన పేర్కొన్నాడు.

తమిళనాడులో ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ దాదాపు 12 సార్లు పర్యటించి ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయానికి గురవటం [illegible]స్తుంటే ప్రజలు వారిని ఎలా వ్యతిరేకిస్తున్నారో అర్థం అవుతోందని ఆయన పేర్కొన్నాడు.

నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు పట్ల తమిళ ప్రజలు చూపిన ఆదరణను పరిశీలించినప్పుడే డి. ఎం. కె. విజయం తథ్యమనిపించిందని ఆయన అన్నాడు.

"డిఎంకె విజయం శ్రీ రామారావుకు వ్యక్తిగత విజయంగా భావించాలి" అని కూడా ఆయన వ్యాఖ్యానించాడు.

చోడవరం వద్ద ప్రమాదం: ఏడుగురు పిల్లల మృతి

(ఆంధ్రపత్రికప్రతినిధి)
రామచంద్రాపురం, జనవరి 22

రామచంద్రాపురం సమీపంలోని చోడవరంవద్ద ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డుప్రమాదంలో ఏడుగురుపిల్లల అక్కడికక్కడే మరణించారు. వారిలో ఏడుగురిని ఆసుపత్రిలో చేర్చారు. వీరిలో ఐదుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

కాకినాడవైపుకు వేగంగా వెళ్తున్న ఒక చిన్నకారు ముందు పోతున్న లారీలను తప్పించబోయి రోడ్డుకు దూరంగా ఆడుకుంటున్న పిల్లల మీదుగా దూసుకొని పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.

చిన్నకారు అదుపుతప్పి రోడ్డుప్రక్కన కాలువలోపడిపోయిందని, వెంటనే కారులో ఉన్నవారు పరారీ అయ్యారని, వారు మద్యంకూడా సేవించి ఉన్నారని ప్రత్యక్ష సాక్షులు అన్నారు. కారులో కొన్ని మద్యం సీసాలుకూడా ఉన్నట్లు తెలిసింది.

ప్రమాదానికి కారణమేమైనా ఈ చిన్నకారు నేడు కాకినాడలో జరుగుతున్న శ్రీముద్రగడ పద్మనాభం ఉద్యమం సభకు హాజరవ్వటానికి వెళ్తున్నట్లు తెలిసింది. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

మ.ప్రదేశ్ ముఖ్యమంత్రి రాజీనామా

న్యూఢిల్లీ, జనవరి 22

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ అర్జున్‌సింగ్‌ని రాజీనామా చేయవలసిందిగా కాంగ్రెసు(ఐ)పార్టీ అధిష్ఠాన వర్గం ఆదేశించింది.

ఈ విషయాన్ని ప్రకటించిన ఆయన [illegible] ఇచ్చారు. ఆయన [illegible] శ్రీమతి రత్నకుమారిపై [illegible] రాత్రి కి చర్యతీసుకోవడం [illegible] ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిచ్చిందని సీనియర్ నాయకులు ఈ సమావేశంలో భావించారని ఆయన తెలిపారు.

శ్రీమతి రత్నకుమారి తాను చేస్తున్న నిరాహార దీక్ష కొనసాగింపు విషయం పినిసి (ఐ) నిర్ణయంపై ఆధారపడి వున్నదని చేసిన ప్రకటనను శ్రీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా తాను పరిస్థితిని అధ్యయనం చేసే వరకు నిరాహారదీక్షను కొనసాగించమని తాను శ్రీమతి రత్నకుమారికి సలహా ఇచ్చానని ఆయన తెలిపాడు.

శ్రీమతి రత్నకుమారి నిరాహారదీక్ష కాంగ్రెస్ (ఐ) నాయకులకు నైతిక బలం చేకూర్చుతుందని కొండ కాంగ్రెస్(ఐ)నాయకులు, కార్యకర్తలు కూడా తనకు చెప్పారని ఆయన అన్నాడు.

తెలుగుదేశం ప్రభుత్వం హత్యా రాజకీయాలకు నిరసనగాను, కాంగ్రెస్ (ఐ) పార్టీ డిమాండ్లను ఆమోదించే వరకు ప్రజా ఉద్యమం తీసుకు రావాలని కాంగ్రెస్ (ఐ) సీనియర్ నాయకులు ఈరోజు గాంధీ భవన్‌లో జరిగిన సమావేశంలో సంకల్పించారని ఆయన తెలిపాడు.

నన్ను తరలించి అరెస్టులు చేస్తున్నారు

విజయవాడ, జనవరి 22:

తనను ఆసుపత్రికి తరలించిన అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టుచేస్తూ వుండటంపట్ల శ్రీమతి వంగనీటి రత్నకుమారి ఆందోళన వ్యక్తంచేశారు.

జిల్లా కలెక్టర్ శ్రీ భట్టాచార్య ఆదివారం ఉదయం 11 గంటలకు ఆసుపత్రికివచ్చి ఆమె ఆరోగ్య పరిస్థితి వైద్యులద్వారా తెలుసుకున్నాడు. ఆమెలోకూడా కాసేపుమాట్లాడి వెళ్ళాడు. ఆమె ఆరోగ్య పరిస్థితి కొద్దిగా మెరుగుపడిందని డాక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. గ్లూకోజ్, హార్లిక్స్‌వంటివి కొద్దిగా అందజేశామనీ, దుందుంను ఆమె నెమ్మదిగా మింగవచ్చని తీసుకోవటం లేదని ఆయన చెప్పారు.

శ్రీమతి రత్నకుమారి స్థానంలో దీక్షకు పూనుకున్న బందరు మండల అధ్యక్షుడు శ్రీ అంబటిని అదివారం వెళ్లాడు జరుగుతున్న పోలీసులు అరెస్టుచేసి తీసుకుపోయారు. ఆయన పోలీసిస్టేషన్‌లో తన నిరసన దీక్షను కొనసాగిస్తున్నాడు.

వెళ్లారు జరుగుతున్న మొత్తం ఉద్యమాన్ని పోలీసులు రాంగించారు. అక్కడ కదలిక అనేదాన్ని లేకుండా చేశారు.

రాత్రి కొందరు కార్యకర్తలను కూడా అదుపులోకి తీసుకున్నారు.

ఈ అరెస్టుల పట్ల, జరిగిన రాంగించడంపట్ల శ్రీమతి రత్నకుమారి కలెక్టర్ పట్ల తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

ఉదయం ఆమె [illegible] వద్ద ఒక చిన్నకారు ఆపి అరెస్టు జరిగింది. ఆ ప్రదేశంలో వేసిన షామియానాను కూడా పోలీసులు తొలగించారు.

చంద్రబాబుతో పోలీసు కుమ్మక్కు

శనివారంరాత్రి అరెస్టు చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను విడుదల చేసే మరూ తాను అహోరం ప్రదర్శనంలో కూడా తీసుకోనని శ్రీపతి రత్నకుమారి కలెక్టర్‌కు చెప్పినట్లు వార్తా సంస్థలు తెలియచేశాయి.

[illegible] రాంగించిన పోలీసులు ముఖ్యమంత్రి అల్లుడు శ్రీ చంద్రబాబు నాయుడులో కుమ్మక్కులు అయిన పేరాసు అమె అరోపించారు.

మేయర్ డాక్టర్ బంధ్యాల శంకర్ ఆదివారం చెళ్ళ ఆసుపత్రిలో శ్రీమతి రత్నకుమారిని పరామర్శించాడు.

శ్రీమతి దాసరి పద్మ కూడా అమెను మాళారు.

ఆసుపత్రి వద్ద [illegible] సి.ఆర్.పి. దళాలు, పోలీసు బందోబస్తు వున్నాయి. ఆసుపత్రికి మామూలుగా చికిత్సకు వెళ్ళే వారి కోసం తగిన ఏర్పాట్లుచేయాలని అమె అధికారులు కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ అమేరకు హామీ ఇచ్చారు.

శ్రీమతి రత్నకుమారిని ఆసుపత్రికి తరలించిన అనంతరం నిర్వహించిన పత్రికా సమావేశంలో దర్యాప్తు అధికారిగా నియమించిన ఏసీ వ్యాలీ కార్యక్రమాన్ని గురించి కాంగ్రెస్ కార్యకర్తలు చర్చలు జరిపారు.

అయన నిరాహారదీక్ష ప్రారంభించిన కొద్ది సేపటికే ఈ అరెస్టు జరిగింది. ఆ ప్రదేశంలో వేసిన షామియాను కూడా పోలీసులు తొలగించారు.



అక్షరపది

వ్యవలేదు గవ్వకూడ
వ్వరికీ ముడుపులు
మాటలు నమ్మకుంటె
చూడు కడుపులు
శారీల రద్దులకే
న్చారెట కోట్లు
బాలులు లేకుంటే
కైంకర్యము లెట్లు?
-మధుర

అర్జున్ సింగ్

ఈరాజీనామాను కోరడం జరిగిందని పలుమంది భావిస్తున్నారు. అయితే ఇంతకు ముందేసింగ్‌తమ పార్టీనాయకుడిలోకలని చర్చలు జరిపినప్పటికీ ఎటువంటి ఫలితం దక్కలేదనే చెప్పాలి.

నిన్నటివరకు ఎటువంటి చర్య తీసుకోని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం రంగోజు అకస్మాత్తుగా శ్రీ సింగ్‌ని తమ పార్టీ కోసం రాజీనామా చేయాలని ఆదేశించింది.

మిజోరం, నాగా ఓట్ల లెక్కింపు నేడే

న్యూఢిల్లీ, జనవరి 22:

మిజోరాం, నాగాలాండ్‌లలో పట్టిన లెక్కింపు సోమవారం ప్రారంభమవుతుంది.

సినిమారంజని

తాజా సంచికలో...!!



ఆ పక్క అందం అలగనేల...
ఈ పక్క అందం నలగనేల...
అంటున్న డాషింగ్ హీరో!!

★ 'ఫిలిం ఫెస్టివల్' పక్షపాతం
చిరంజీవి ఆగ్రహం!

★ భానుప్రియ నటిస్తే చిత్రాలు హిట్ అవవు...?!
-ఈ ప్రచారంపై అందాల నట సమాధానం ఏమిటి?!

★ పంద రూపాయలతో బొందాయి వెళ్ళి కొట్టేశారు
ఇదో విశిష్ట వ్యక్తి!!
-ఎవరా వ్యక్తి...?! - సినీ గగనంలో మెరిసిన నక్షత్రాలలో చదవండి!!

★ మతిభ్రమలు లేని మలయాళ మహా నటుని మాటలు!!

★ పేదవాడు కుక్కలాగా ఎందుకు బ్రతకాలి?!
- "శ్రీదేవి" రాజకీయ మాటలు

★ గోల్డ్‌స్టార్, మెగాస్టార్
కలిసి నటిస్తున్నారా?

సుధీర్ పంపిన వివరాల తాజా సమాధానం కోసం మెగాస్టార్‌తో ముఖాముఖిలో కలవండి!

ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా ఇరుగు పొరుగు రాష్ట్రాలలో
లక్షలాది పాఠకుల నంబర్‌వన్ సెలక్షన్!!

-సుదీర్ఘ చిత్రం
సచిత్ర సమీక్షలు
-1989 కాలెండర్
నాల్గవ పేజీ
గాల్స్టార్లతో సమీక్షలు
ఇవేకాక ఎన్నో... ఎన్నో... వాటిన్నీ, లేటెస్ట్ న్యూస్ వార్త లకోసం తాజా సంచికను చదవండి!

మీకంటికి విందు
మనసుకు పసందు!!

సినిమారంజని ★ ఆంధ్రపత్రిక
సంస్థ నుంచి మరో అపురూప సంచిక

ఇది నిజంగా 'మాలపిల్ల' సినిమా

న్యూఢిల్లీ, జనవరి 22:

అగ్రకులాలకు హరిజనులకు మధ్య ప్రచ్ఛన్నయుద్ధమేస్తే భగ్గుమంటుంది. సంఘ సంస్కరణలను గురించి వేదికమీద గంభీరోపన్యాసాలు దంచేయవచ్చు. సంపుటాలకొద్దీ గ్రంథాలు రాయొచ్చు సినిమాతీసి ప్రచారం చెయ్యొచ్చు సంస్కారవాదుల అభయాలు అమలుకి రావటం బాలారిష్టం.

ఇంకో దృష్టాంతం. బీహార్ రాష్ట్రం మధుబని జిల్లా దర్బాంగ కమీషనర్లో అధికారిగా శ్రీ బిలానంద జా 4వరగతి ఉద్యోగి.

కులానికి బ్రాహ్మణుడు. 1979లో యూ ఓ హరిజన అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. 1984లో అతని ఉద్యోగం ఊడింది. నిధులకు హాజరు కాలేదనే శుష్కమైన కారణంవల్ల అతన్ని ఉద్యోగంలోంచి బీహార్ ప్రభుత్వము తొలగించింది.

దార్యా. ముగ్గురు పిల్లలను పోషించాలి. పోయిన ఉద్యోగం కోసం పోరాటం సాగించాడు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కదిలించాడు.

బీహార్ ముఖ్యమంత్రి, భారత ప్రధాని దృష్టికి తీసుకు రావటానికి బోట్క్లబ్ ముందు తిష్టవేసి విశ్వ ప్రయత్నం చేశాడు. కాని పరిణతం ఇంకా దక్కలేదు. రిపబ్లిక్ డే వస్తోందని బోట్క్లబ్ముందు యూను జాతీ చెయ్యమని పోలీసులు బెదిరిస్తున్నారు.

గర్భదరిద్రుడయిన యూకు దిక్కూ మొక్కూలేదు. పైగా పోలీసులు అతను దేశుకున్న గుడారాన్ని భారత రాజధానికి ఏ గొప్ప అతిథి వచ్చినా పీకేస్తూ వచ్చాడు. మొన్న గోర్బచేవ్ వచ్చినప్పుడు కూడా అంతే.

గత ఏడాది రిపబ్లిక్ డే మర్నాడు యూ బోట్క్లబ్ వద్ద టెంట్ వేసుకొని జూన్ 6వరకు ధరణా సాగించినట్లు సీపీఐఎంపి శ్రీ సైఫుద్దీన్ చౌదురి చెప్పాడు. జూన్ 7నుంచి నవంబర్ 25వరకు ఆమరణ నిరాహారదీక్ష చేశాడు. కాని పోలీసులు అతడ్ని ఆస్పత్రిలోచేర్చి డాక్టర్లచేత రక్తం ఎక్కించారు. సెలయినీటిలో ఇప్పించారు. వట్ట పరిహారం, పెన్షనక్కరలేదు. 5 వేలు బీహార్ ప్రభుత్వం ఇచ్చినట్లు. అవమానపుచ్చుకొన్నట్లు దొంగ పత్రాలు సృష్టించి అధికారులు యూను సంతకం పెట్టమనేవారు. యూ నిరాకరించేవాడు.

1985 అక్టోబర్లో యూ ఢిల్లీవచ్చి నిరాహారదీక్ష మొదలెడితే జాతిప్రదాతం వల్ల ప్రతిపక్షనాయకులు జగ్జీవన్రాం వాజపేయ్, చంద్రశేఖర్ వచ్చి చూసి వెళ్ళారు. అప్పటి బీహార్ ముఖ్యమంత్రి శ్రీ బిందేశ్వరిదూబెకూడా వచ్చి చూశారు.

పార్లమెంటు జనతాదర్బార్ హాలుకి వస్తే బకాయిలు, బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

యూ కేసు పరిశీలించమని ముఖ్యమంత్రి తన కార్యదర్శికి ఆదేశాలిచ్చారు. కార్యదర్శి ఆదేశం ప్రకారం కమీషనర్ని చూడడానికి యూ దర్బాంగా వెళ్ళాడు. తీరా దర్బాంగావెడితే ఆకమీషనర్ సహర్సాకి బదిలీ అయినట్టు తెలిసింది.

సహర్సా వెడితే అక్కడి వారికి అదేకథలు లేవని చల్లగా చెప్పారు.

కాళ్ళిడ్చుకొంటూ పాపం యూ, పాట్నా వచ్చాడు. జిల్లా అధికారులకు అదేకథలు వంపినట్లు అధికారులు పాత పాటే పాడారు. ముఖ్యమంత్రిని చూడటానికి యూకి అనుమతి ఇవ్వలేదు.

తన దురవస్థ ప్రధాని రాజీవ్గాంధి చెవులో పడితే పరిష్కారం అవుతుందని గంపెడాశతో యూ ప్రయత్నిస్తాడు కాని ప్రధాని దర్శనం కాలేదు.

4నెలలు క్రితం ప్రధాని కార్యాలయంలోని సతీష్ శర్మ అనే అధికారిని యూ కలుసుకున్నాడు. ఆ అధికారి కుమార్ అనే వ్యక్తిని చూడమని అన్నారు. తను సహాయం చేయగలను కాని బీహార్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు తెలిస్తే కథంతా మసగబారుతుందని కుమార్ చెప్పాడు. నీ హోదాలో నీ తమని సాధ్యమవుతుందని అయన కలలకు వలహా ఇచ్చారు.

కాని ఇది అయే పనికాదు. తన కులం పిల్లను తప్ప వేరేకులానికి చెందిన బారి పిల్లను చేసుకొన్నాడా అ వ్యక్తిని నిలువునా సజీవ దహనం చేస్తారు. తన భార్య తల్లిదండ్రులే కూతురు చస్తేనయం అని అనేను కాల్చేయడానికి ప్రయత్నించారు తనకు రాష్ట్ర ప్రభుత్వం నుండి పైసా రాలేదు. తన భార్యను సదుపుమంటానాహంసటు పెడుతోంది.

రాజధానిలోని బీహార్ భవనంలో నైనా యూకు ఉద్యోగం ఇస్తే బాగుంటుందని సి.పి.ఎం.ఎంపి, చౌదరి ప్రధానికి రాసిన ప్రత్యుత్తరం లేదు.

చివరికి హోంమంత్రి శ్రీబూటా సింగ్ యూకేసుని తప్పక పరిశీలిస్తానని జవాబిచ్చారు. మాలపిల్లను పెళ్ళాడినందుకు బ్రాహ్మణ యువకుడికి ఈ దేశంలో జరుగుతున్న ప్రాయశ్చిత్తంఇది.

సింగ్ నిష్క్రమణ యదార్థమే!

న్యూఢిల్లీ, జనవరి 22:

బీహారు గవర్నరు శ్రీ గోవింగ్ నారాయణ్సింగ్ రాజీనామా చేశారు. ఆయన తమ రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి పంపించారు. ముఖ్యమంత్రి శ్రీ భగవత్ ఝా అజాద్తో అభిప్రాయ భేదాలు ఏర్పడటం చేత రాజీనామా సమర్పిస్తున్నామని. తనను పదవి నుండి విముక్తి చేయాలని శ్రీ గోవింద నారాయణ్సింగ్ కోరారు. అయితే తాను మధ్యప్రదేశ్ రాజకీయాలలో చురుకుగా పాల్గొంటానని అయన తెలియ జేశారు.

గవర్నర్ పదవికి శ్రీ సింగ్ రాజీనామా చేయదలచినట్లు కొన్ని పత్రికలు (ఆంధ్రపత్రికతో సహా) రెండు రోజుల ముందే తెలిపాయి.

బాణాసంఛా ప్రేలి 26మంది మృతి

ఢిల్లీ, జనవరి 22:

దక్షిణచైనాలోని హునన్ ప్రాంతంలో ఒక బాణాసంచా ఫ్యాక్టరీ ప్రేలి 26 మంది చనిపోయారని 18 మంది తీవ్రంగా గాయపడ్డారని ప్రభుత్వ అధ్వర్యంలోనిరేడియో అదివారంనాడు తెలిపింది.

శుక్రవారంనాడు చెన్గాన్కౌంటీలోని ఒక ఇంటిలోనున్న యాపార్టరిలో 5 టన్నుల మందుగుండు సామాను ప్రేలి తగులబడిపోవటంలో 21 మంది మృతిచెందగా ఆస్పత్రిలో 5 మంది చనిపోయారు.

లూనార్ క్రొత్త సంవత్సరం సంబరాలకి, చైనాలోని ముఖ్య కళపదినం, వసంతోత్సవం ప్రారంభంగా విడ్రవరిలో జరుపుకోవటానికి యీ బాణాసంచా తయారుచేస్తుండగా యీ ప్రమాదం జరిగింది.

మానభంగం కేసులో ముద్దాయి విడుదల

విజయవాడ, జనవరి 22: విజయవాడ, కొత్తపేట, ఆంజనేయవాగు వద్ద కాపురముంటూ వున్న యువతిపై అదేప్రాంతానికి చెందిన రౌతుల మురళీకృష్ణ అనే యువకుడు 86 సెప్టెంబరు 18వతేదీ రెండోశనివారం 2 గంటల సమయంలో అత్యాచారం జరిపి, యువతని మానభంగం చేసారని రెండవ టౌను పోలీసువారు అతనిపై ఐ.పి.సి 363, 376 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసారు.

కేసులో పదిమంది సాక్షులను విచారించారు. ముఖ్య సాక్షులందరూ ప్రాసిక్యూషన్కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పారు. శుక్రవారం ఒకరవ అదనపు అసిస్టెంటు సెషన్సుజడ్జీ శ్రీ వి. విశ్వేశ్వరరావు ముద్దాయి నిర్దోషియని తీర్పు యిచ్చారు.

కేసులో ముద్దాయితరపున శ్రీ గొరసు రెడ్డి వాదించారు.

శరీర సౌష్టవం రెజ్లింగ్ పోటీలు

హైదరాబాద్, జనవరి 22:

నేషనల్ బరన్ డ్లగ్ చిలకలగూడ పికెంద్రాబాద్ వాడు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఒకరోజు నేషనల్ ఆర్మ్ రెస్లింగ్ పోటీలను ఆంధ్ర ప్రదేశ్ ఆర్మ్ రెస్లింగ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాడు. అన్నిక్లబ్బుల వారు ఎంట్రీలను పంపటానికి ఈ నెల 25వతేదీ చివరి గడువు. వివరాలకు పని చేస్తున్న సంచాలకుడు శ్రీ ఎమ్. ఎ. రహీమ్ను కలువవచ్చునని ఒక ప్రకటనలో తెలిపాడు.

అదే రోజున బాడీ బిల్డింగ్ పోటీలు కూడా జరుగుతాయని ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ అమెచ్యూర్ బాడీబిల్డర్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు.

సభలు-సమావేశాలు

రవీంద్రభారతి

సాంస్కృతిక కార్యక్రమం భారత్ హెవీఎంట్రికల్స్.

హుస్సేన్ లిరిట్జు

ఉ. 9.30 దివాన్ ఎర్.రామగుండు థర్మల్పవర్ స్టేషన్లు అభినందన సభ నేషనల్ సెక్రిటెస్పిర్ అధ్వర్యంలో వర్క్షాప్ ప్రారంభోత్సవం. కార్మిక మంత్రి శ్రీ పి.జనార్దన్రెడ్డి.

బాలగులాబీవివాహ్

పిల్లల నృత్యోత్సవాలు - కుమారి వనితారెడ్డి సీతాదేవి అధ్యక్షులు - శ్రీ సి.నాగభూషణం. సినీనటులు ముఖ్యఅతిథి- సాయంత్రం 6గంటలకు - శ్రీకృష్ణ దేవరాయాంధ్ర మహానిలయం, సుల్తాన్బజార్, హైదరాబాద్.

భవిష్యత్ కార్యక్రమ నిర్ణయం రేపే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22:

విజయవాడలో నిరవధిక నిరాహార దీక్ష జరుపుతున్న స్వర్గీయ వంగవీటి రంగా సతీమణి శ్రీమతి రత్నకుమారికి రక్షణ విషయంలో హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలని ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) సంఘం నిర్ణయించినట్లు తెలిసింది.

అదివారంనాడు గాంధి భవన్లో పిసిసి (ఐ) అధ్యక్షుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో పైమేరకు నిర్ణయించినట్లు తెలిసింది.

విజయవాడ ఎమ్మెల్యే శ్రీ వంగవీటి మోహనరంగా హత్యానంతరం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితిని తెలుగుదేశం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కార్యవర్గం తీవ్రంగా చర్చించింది.

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, మాజీ మంత్రులు, శ్రీ కె. రోశయ్య, శ్రీ ఎ. మదన్ మోహన్, చనుమోలు వెంకటరావు, పి. నర్సారెడ్డి పి. జగన్నాథరావు, పి. దాసు, కాసన మండలి మాజీచైర్మన్ శ్రీ ముకవిల్షా ప్రభృతులు ఈ సమావేశానికి హాజరైనారు.

శ్రీమతి రత్నకుమారికిరక్షణ కల్పించవలసిందిగా హైకోర్టు జిల్లా పాలనాయంత్రాంగానికి ఇచ్చిన తాత్కాలిక ఉత్తర్వుల విషయంలో జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను ఈసమావేశం సమీక్షించినట్లు తెలిసింది.

హైకోర్టులో ఇచ్చిన తాత్కాలిక ఉత్తర్వులకు రాష్ట్రప్రభుత్వం విఘాతం కల్గిస్తే తీవ్రంగా పరిగణించాలని పిసిసి (ఐ) కార్యవర్గం నిర్ణయించినట్లు తెలిసింది.

తెలుగుదేశం ప్రభుత్వ హత్యా రాజకీయాలకు నిరసనగా ప్రదేశ్ కాంగ్రెస్(ఐ) పిలుపునమేరకు ఇతరజిల్లాలలోను మండలాలలోను కాంగ్రెస్ (ఐ) పార్టీ నిర్వహించిన నిరాహార దీక్షలను కూడా ఈసమావేశం సమీక్షించినట్లు తెలిసింది.

సోమవారంనాడు జరిగే కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచర్ పార్టీ సమావేశం అనంతరం శ్రీమతి రత్నకుమారి నిరాహారదీక్ష విషయంపై పిసిసి (ఐ) కార్యవర్గం చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించాలని నిర్ణయించినట్లు తెలిసింది.

జనతాదళ్కు నకిలీ కాంగ్రెస్ ప్రమాదం

బెంగుళూరు, జనవరి 22:

జనతాదళ్ అధ్యక్షుడు శ్రీవి.పి.సింగ్ కర్నాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీరామకృష్ణ హెగ్డే, మాజీ కేంద్రమంత్రి శ్రీఅరుణ్నెహ్రూ పంపి ప్రతిష్టక్షేత్రలో ఒక నకిలీ కాంగ్రెస్ని తయారు చేస్తున్నారని జనతాపార్టీ నాయకుడు శ్రీ సుబ్రమణ్యస్వామి ఆరోపించారు.

వీరంతా జనతాదళ్లో కాంగ్రెస్(ఐ) తిరుగుబాటుదారులను నింపాలని ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పాడు.

శ్రీరాజీవ్మంగళ్ పాండేని ఈ పంథ అర్థంగా ఆయన ఉదహరించారు. వీరు ముగ్గురు కలసి జనతా పార్టీకి ఉన్న జయప్రకాష్ నారాయణ్ ఆశయాలను తుంచి వేస్తున్నారని ఆయన అన్నారు.

జనతాదళ్లో శ్రీచంద్రశేఖర్ ఉన్నప్పటికీ, ఆయన మాత్రమే సంతాల్ సమస్యను తీర్చగల దీక్షాన నాయకుడని శ్రీస్వామి పేర్కొన్నాడు.

పార్టీలో తమకు పదవులు రాలేదన్న విషయమై జనతాపార్టీ జనతాదళ్లో విలీనం కావాటానికి వెనకాడుతున్నారా అన్న ప్రశ్నకు. ప్రారంభిక నిబంధనలు పూర్తి చేయనందుకు జనతాపార్టీ తన గుర్తింపు ఉంచుకోదలచిందని శ్రీస్వామి చెప్పారు.

శ్రీ హెగ్డే అమోదం తెలిపిన భూమి అమ్మకపు లావాదేవీలో శ్రీ యస్. ఆర్ బొమ్మైకి, శ్రీ దేవెగౌడకి ఎటువంటి సంబంధంలేదని శ్రీ స్వామి తెలియజేసారు. వారు మంత్రులు అయినప్పటికి అంత పెద్ద విషయాల్లో వారిని ఇరికించడం భావ్యం కాదని శ్రీస్వామి అన్నారు.

తపోవనంలో గ్రంథాలయం

హైదరాబాద్, జనవరి 22:

అలభ్యమైన అమ్నాయాలను తపోవనాల్లో ఋషులు శిష్యులకు బోధిస్తూ ఉండేవారు. ప్రస్తుత కాలంలో అ తపోవనాలు కాని అ ఋషులు కాని లేరు. లిఖితమైన పాఠాన్ని జ్ఞాన పిపాసులు స్వయంగా చదివి ఆత్మసిద్ధి పొందవలసిందే.

సెంట్రల్ ఎక్సయిజ్ కాలనీలోని కం అధ్యాత్మిక కేంద్ర తపోవనంలో రెండంతస్తుల మందిరాన్ని ఏతత్ సంస్థ సంస్థాపకులు శ్రీ వేములకొండ జగన్నాథరావు నిర్మించి పైఅంతస్తులో గ్రంథాలయంగా కింద అంతస్తును కృష్ణమందిరంగా నామకరణ చేశారు.

గ్రంథాలయం ఇంగ్లీషు తెలుగు భాషల్లో గ్రంథాలు పత్రికలు అనేకం ఉన్నాయి. గ్రంథాలయాన్ని తెలుగు విశ్వవిద్యాలయం విజ్ఞానకోశ ప్రధాన సంపాదకులు డా. ముదికొండ వీరభద్ర శాస్త్రి అవిష్కరించారు. డా. ఎం. శివప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రంథాలయ ప్రాముఖ్యంపై ప్రసంగించారు. విజయనగర మహారాజ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ప్రముఖ వైజ్ఞానిక శాస్త్ర రచయిత శ్రీ వసంతరావు వెంకటరావు ప్రసంగిస్తూ తమకు ఏ అధ్యాత్మిక సాంస్కృతిక కేంద్రం పుష్టినివ్వటానికి నుండి దానిపై మమకారం పెంచుతుందని శ్రీ జగన్నాథం నిరంతర నామ పారాయణ త్వంలో దినదినాభివృద్ధి పొందుతూ వచ్చినందుకు తమ పనితో అనందదాయకంగా ఉందని అన్నారు. ఎం. శివరామకృష్ణ అధ్యక్షత వహించారు.

యుగోస్లావియా ప్రధాని మార్కోవిక్

బెల్గ్రేడ్, జనవరి 22: యుగోస్లావియా ప్రధానమంత్రి క్రోవాషియాకి చెందిన మార్కోవిక్(64)అని రాష్ట్రపతి టితుడు గురువారంనాడు ఇక్కడ తెలిపింది. మార్కోవిక్ తన ప్రత్యర్థి బోరిసావ్ జోరిక్ని స్వల్ప మెజారిటీతో ఓడించాడు దేశంలో పెద్దదైన సర్బియా ప్రాంత పార్టీఅధికార్లు ఈ పదవికి ప్రతిపాదించిన అభ్యర్థి బోరిసావ్ జోరిక్

ఆదివరకు ప్రభుత్వంలో అన్నిప్రధాన పదవులను ఆక్రమించిన మార్కోవిక్ పశ్చిమాన దేశంలో ఎనిమిదిప్రాంతాల ప్రాంతీయత్వం ఉండేవిధంగా మంత్రి వర్గాన్ని రూపొందించుకోవాలి.

జస్టిస్లాల్కు సుప్రీంకోర్టు నోటీసు

న్యూఢిల్లీ, జనవరి 22: కేంద్ర స్వరాష్ట్రమంత్రి శ్రీ రజ్లాల్కు సుప్రీంకోర్టు శుక్రవారంనాడునోటీసు జారీచేసింది.

శ్రీ రజ్లాల్పై వచ్చిన అరోపణలను కొట్టివేస్తూ హైకోర్టు యిచ్చిన తీర్పుద్వారా సవాలుచేస్తూ హర్యానా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్పై సుప్రీంకోర్టు పై విధ్య తీసుకున్నది.

శుక్రవారం 22 నాటికి ఆ నోటీసుకు సమాధానం పంపించాలని జస్టిస్ టి. సి. రే, జస్టిస్ ఎస్. ఆర్. పాండ్యన్లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది.

రు.11 లక్షల బంగారం పట్టివేత

హైదరాబాద్, జనవరి 22: దుబాయి నుంచి వచ్చిన ఒకప్రయాణీకుడివద్ద నుంచి కస్టమ్స్ అధికారులు హైదరాబాద్ విమానాశ్రయంలో 11 లక్షల రూపాయల విలువచేసే 3.5 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. గొలుసులు, గాజులు రూపంలో యివిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా యిద్దరిని అరెస్టు చేశారు. హైదరాబాద్ అదనపు సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరు శ్రీ ఎం. ఎస్. రాజప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్నట్టు అధికారప్రకటన తెలియజేసింది.

ఎన్.సి.సి. పై సి.పి.ఎం ఆందోళన

న్యూఢిల్లీ, జనవరి 22:

శ్రీ రాజీవ్గాంధి పరిపాలనను వ్యతిరేకంగా వామ పక్షాలు ఏర్పాటు చేసిన జాతీయ ప్రచార సంఘం (ఎన్.సి.సి.) పై సి.పి.ఎం. వర్గాల నుండి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

శ్రీ బహుగుణ అధ్వర్యంలోని లోక్దళ్ (బి). శ్రీ రామ్దన్ అధ్వర్యములోని జనమోర్చ. శ్రీ ఉన్ని కృష్ణన్ అధ్వర్యంలోని కాంగ్రెస్(ఎస్) లను కలుపుకుని నాలుగు వామ పక్షాలలో కలిసి జాతీయ ప్రచార సంఘాన్ని ఏర్పాటు చేయాలని సి.పి.ఎమ్. నిర్ణయించింది. అయితే పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు అనేక మంది ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది ఒక తొందరపాటు నిర్ణయమని, దీని ని ఏర్పాటు చేయడానికి ఇంకా సమయం రాలేదని పార్టీ నాయకత్వంలోని ఒక వర్గం భావిస్తోంది.

శ్రీరామ్దన్, శ్రీబహుగుణ, వర్గాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జనతాదళ్ నిర్ణయించడం సి.పి.ఎమ్.కు ఆందోళన కలిగించింది. అంతేగాక నేషనల్ ఫ్రంట్లో సంబంధాలు పెడుగుడుపుకోవాలంటే వామ పక్షాలు ఈ రెండువర్గాలలోనూ సంబంధాలు తెంచుకోక తప్పదని జనతాదళ్ నాయకుడు జాతీయఫ్రంట్ కన్వీనర్ శ్రీ వి.పి. సింగ్ స్పష్టంచేయడం సిపిఎంను ఇరకాటంలో పెట్టింది.

శ్రీ బహుగుణ జాతీయ ప్రచార సంఘం ఏర్పాటుచేయడంలో సిపిఎం ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.ఎమ్.ఎస్ నంబూద్రిపాద్, పాలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ హరికిషన్సింగ్ సుర్జీత్ ప్రధానపాత్ర వహించారు. ఒక్క సిపిఐ మాత్రమే ఈ నిర్ణయానికి ఏకాభిప్రాయంలో మద్దతు నిస్తోంది. మరోరెండు వామపక్షాలైన ఆర్.ఎస్.పి ఫార్వర్డ్ బ్లాక్లు జాతీయ రాజకీయాల్లో తమకు కూడా క్రియాశీలకపాత్ర లభిస్తుందనే ఉద్దేశ్యంతో సి.పి.ఎమ్.కి చేతులు కలిపాయి. అయితే ఈ రెండు పార్టీలకు శ్రీ బహుగుణ విషయంలో కొన్ని అనుమానాలున్నాయి.

జాతీయ ఫ్రంట్ కన్వీనర్ తమ పూర్వపు విధానంలో మార్పు రాదని బహిరంగ స్పష్టం చేయడంతో ఎన్.సి.సిలో చేతులు కలపడమా లేక జాతీయ ఫ్రంట్తో ఒక అవగాహనకు రావడమా అనేది తేల్చి చెప్పవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఎట్టి పరిస్థితుల్లోను జనతాదళ్ వెదిరింపులకు లొంగేది లేదని, ఎన్.సి.సిని కొనసాగిస్తామని శ్రీ హరికిషన్ సింగ్ చెపుతున్నారు. ఎన్.సి.సి.లో చేరిన వారిని బహిష్కరిస్తామని జాతీయ ఫ్రంట్ చైర్మన్ ప్రకటించడం దురదృష్ట కరమని సిపిఎమ్ వారపత్రిక "పీపుల్స్ డెమొక్రసీ" పేర్కొంది. వివిధ వర్గాలలో వచ్చిన విభేదాలను విస్మరించి రాజీవ్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సమైక్యం కావలసిందని శ్రీ సుర్జిత్ విజ్ఞప్తి చేశాడు.

నేషనల్ ఫ్రంట్ చేర్మన్ శ్రీ ఎన్.టి. రామారావు, కన్వీనర్ శ్రీ వి.పి. సింగ్ మంగళవారం కలకత్తాలో శ్రీ జ్యోతిబసును కలుసుకొని చర్చలు జరుపుతారు. తదనంతరం ఈ నెల 28న జరిగే కాంగ్రెసేతర ముఖ్యమంత్రుల సమావేశంలో జాతీయఫ్రంట్లో సిపిఎంకుపుడ్య వంబంధాలగురించికూడా చర్చిస్తారు. జనతాదళ్ వ్యతిరేకశక్తులతో మరో ఫ్రంట్ ఏర్పాటుచేయడం వల్ల కాంగ్రెస్ లాభపడుతుందని ఈ నాయకులు భావిస్తున్నారు.

భార్యను వేధించిన "అమితాబ్" అరెస్ట్

బొంబాయి, జనవరి 22:

మహారాష్ట్ర అర్థిక శాఖలో సహాయ కార్యదర్శిగా పని చేస్తున్న శ్రీ అమితాబ్ చంద్రను పోలీసులు అరెస్టు చేశారు.

ఆయన తన భార్య శ్రీమతి సప్నను కొట్టాడన్న నేరంపై భారత శిక్ష స్మృతిలోని 325 అధికరణం క్రింద అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియజేశారు. అదేరోజు శ్రీ చంద్రను 1500 రూపాయల బెయిలుపై విడుదల చేశారు.

శ్రీ చంద్ర తన ఇంట్లో పనిచేసే పని అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకున్నారన్న విషయంపై ఈ దంపతులు కొన్నాళ్ళుగా గొడవపడుతున్నట్లు తెలిసింది. తన భర్త కొట్టడంతో గాయపడి పగిలి ఒక పన్ను తీసివేయవలసి వచ్చిందని శ్రీమతి సప్న తన పిటిషన్లో పేర్కొంది.

శ్రీ చంద్ర కొన్నాళ్ళుగా కొన్ని దస్తావేజులపై అమె సంతకం పెట్టించడానికి ప్రయత్నిస్తున్నాడని అందులో విడాకుల పత్రంకూడా ఉందని శ్రీమతి సప్న తెలియజేసాడు. విడాకులు తీసుకోవడం తనకు ఇష్టం లేదని కూడా అమె చెప్పాడు.

అయితే తన భార్యకు మతి స్థిమితం లేదని ఒక్కోసారి క్రూరంగా ప్రవర్తిస్తుందని శ్రీ అమితాబ్ చంద్ర చెప్పాడు. వీరికి 13 ఏళ్ళ పాపతో పాటు 10 ఏళ్ళ కొడుకు ఉన్నారు.

శ్రీ అమితాబ్ చంద్ర ఐ.ఎ.ఎస్. అధికారి కావటంచేత పోలీసులు, అధికారులు విచక్షణ చూపుతున్నారని శ్రీమతి సప్న తరపు న్యాయవాది శ్రీ అమిత్ భౌమిక ఆరోపించాడు.

అయితే ఆరోపణలు రుజువు కానంతవరకు శ్రీ అమితాబ్ చంద్ర బెయిల్పై బయట తిరుగ వచ్చునని. అవసరమైనప్పుడు కోర్టుకు వస్తారని పోలీసులు అంటున్నారు.

శ్రీ అమితాబ్ చంద్ర ఒక ఐ. ఎ. ఎస్. అధికారి అని అయన పాలిపోకూడదని తాము అనుకోవటం లేదని కూడా పోలీసులు స్పష్టం చేశారు.

29 లక్షల విలువైన మాండ్రెక్స్ స్వాధీనం

బొంబాయి, జనవరి 22:

సహార్ విమాన ప్రయాణ కార్గో కాంప్లెక్స్ నుండి రు. 29 లక్షల విలువ గల 49 కిలోగ్రాముల మాండ్రెక్స్ మత్తుమందు బిళ్ళలను నగర పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

ఎక్కడిగొంగళి అక్కడే

హైదరాబాద్, జనవరి 22:

భారత రాజ్యాంగం అమలులోకివచ్చి 39 సంవత్సరాలైన అందరికీ విద్య అందించాలనే రాజ్యాంగలక్ష్యం సాధించలేకపోయాడని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఓ. చెన్నపరెడ్డి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్యా సంరక్షణ సన్నాహక సమితి అదివారం జాతీయ విద్యావిధానంపై ఏర్పాటు చేసిన సదస్సులు కమిటీ అధ్యక్షులైన శ్రీ చెన్నపరెడ్డి ప్రారంభోపన్యాసంలో పై విధంగా పేర్కొన్నారు.

నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా ఎక్కువమంది పట్టభద్రులను తయారుచేయడంవల్ల ఉపయోగం లేదని ఆయన అన్నారు.

అందరికీ విద్యగరపాలనే లక్ష్యసాధనకు విద్యను తప్పనిసరి చేయాలని, ముఖ్యంగా అట్టడుగు వర్గాలవారిని పైకి తేవడానికి విద్యా విధానంలో అవసరమైన మార్పులు చేయాలని శ్రీ రెడ్డి సూచించారు.

దేశంలో విద్యా విధానం సమాజానికి సరాసరి రీతిలో విధంగా లేదని కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. సూచన విద్యా విధానంలో మార్పులు చెప్పి, అందరికీ విద్య లభ్యమయ్యేలా సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తేవాలని అయన సూచించారు. విద్యావంతులను, విద్యా హక్కులను, పనిచేసే హక్కులను రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో చేర్చాలని ఆయన సంఘం కోరుతున్నట్లు ఆయన చెప్పారు.

పవార్ సన్నిహితులపై 'ఆదాయ' దాడి

బొంబాయి, జనవరి 22:

ఆదాయపు పన్ను శాఖ యిటీవల జరిపిన దాడులలో కాంగ్రెస్ (ఐ) ఎం.ఎల్.ఏ. శ్రీ సురేష్జైన్, మాజీ ఎం.ఎల్.ఏ. శ్రీ అచ్యుత్ పటేల్పై కూడా పన్నాయి. నీర్జదు ముఖ్యమంత్రి శ్రీ శరద్పవార్కి సన్నిహితులని తెలుస్తోంది.

ఈ దాడుల వెనుక కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ హస్తం ఉందని. అయన స్వయంగా ఇక్కడికి వచ్చి అధికారులకు హుకుం జారీ చేశారని పలువురు భావిస్తున్నారు.

ఎం.ఎల్.ఏ.లపై దాడి జరిపేటప్పుడు అర్థిక మంత్రి అనుమతి తీసుకోవలసి తప్పనే నరి అని అధికారులు వెల్లడి జేసారు. దాడికి గురైన నలుగురిలో ముగ్గురు శ్రీపవార్కి సన్నిహితులు. ఈ నలుగురికి రాజకీయాలలో అంతో ఇంతో సంబంధంఉన్నారనే చెప్పారు. పార్టీపరంగా జరిగే బహిరంగ సభలకు వాహనాలు, పెట్రోలు, డీజిల్, మొదలైన ఏర్పాట్లు అన్ని శ్రీ జైన్ చూసుకుంటారని పలువురు అంటున్నారు. శ్రీ పవార్ని ఇబ్బంది పెట్టడానికే శ్రీ చవాన్ ఇలాంటి పనిచేశారని శ్రీపవార్ సన్నిహితులు అంటున్నారు.

ఇదిలా ఉండగా అధికారులు ఈ వ్యాపారులకు చెందిన 20 బ్యాంకు లాకర్లను సీల్చేశారు. వచ్చే వారం వరకు ఈలాకర్లు తెరవటానికి వీలు లేదు. ఏదిఏమైనా కేవలం రాజకీయ కక్షలమూలంగా శ్రీచవాన్ ఇలాచేశాలు వారని పలువురి భావన.

మాయను చంపిన అల్లుడు

మైలవరం, జనవరి (నవజ్యోతి) 22 ఇక్కడికి 12 కి.మీ దూరంలోని గణపవరం గ్రామంలో వల్లెం కోటేశ్వరరావు (40) అను అతను గురువారం సాయంత్రం ఇంటివద్ద తన అల్లుడు చేమంతుల సాంబశివరావు(22) చేతిలో దాడిగంగా హత్య గావింపబడ్డాడు.

చేమంతుల సాంబశివరావు విజయవాడ సమీపంలో గల కొత్తూరు తాడేపల్లి గ్రామానికి చెందినవాడు. సంక్రాంతి పండుగకు అల్లుడైన చేమంతుల సాంబశివరావును ఇంటికి అహ్వానించలేదని, ఈ కోపంలో సాంబశివరావు గురువారం నాడు గణపవరం గ్రామం వచ్చి తన అత్తను తనలో సంప్రదించిగా మామను కోరాడని. ఈసందర్భంగా మామఅల్లుళ్ళ మధ్య వాగ్వివాదం జరిగి, కోపోద్రిక్తుడైన సాంబశివరావు ఇనుప పనిముట్టుతో మామను రెండుసార్లు తలపులో పొడవగా తమలమ్మ "ఆంధ్రపత్రిక" ప్రతినిధికి తెలిపి, ముఖ్యమంత్రికిపంపిన వినతిపత్రం ప్రతిని అందచేశాడు.

శ్రీమతి కమలమ్మ, శ్రీ మండిం మోహనరావులు 1972 లో వివాహం చేసుకున్నారు. వీరికి 12 సంవత్సరాల అడపిల్ల, 8 సంవత్సరాల మగపిల్లవాడు ఉన

మిత్రపక్షాల శాంతి ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 22: కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాలను కుట్రలతో కూల్చేందుకు కేంద్రపాలకపక్షం ప్రయత్నాలపట్ల నిరసనగా తెలుగుదేశం సహా వామపక్షాలు శనివారం ఇక్కడ ప్రదర్శన ఊరేగింపు జరిపాయి.

తెలుగుదేశం మార్క్సిస్టు వి జె పి జనతాదళ్ పార్టీలు విజయవాడ గుంటూరు, ఏలూరు, కాకినాడల్లో వేటిని నిర్వహించాయి.

ఊరేగింపునకు సరకు అనుమతి ఉన్నట్లు శుక్రవారం, శనివారం కూడా అ పక్షాల నాయకులు పత్రికల వారికి తెలియచేశారు.

అయితే దరఖాస్తు పెట్టాడానికి, ఊరేగింపునకు, సరకు అనుమతించను లేదు, అ దరఖాస్తును తిరస్కరించనూ లేదని పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలియజేశారు.

అనుమతిలేకపోయినా అది జరుగుతుందే ఏంచేస్తారన్న ప్రశ్నకు ఏం చేస్తాం జనం వచ్చినప్పుడు ప్రమాదం చేయడం మా విధి అని ఆ అధికారి ప్రత్యుత్తరమిచ్చారు.

పరిస్థితులు ఇంకా సమస్థితికిరాని కడుణంలో వీటిని తలపెట్టడం సముచితం కాదని కొందరు పెద్దలువ్యాఖ్యానించారు.

శ్రీమతి రత్నకుమారి దీక్షను శుక్రవారం పి. సి. సి. నాయకత్వం విరమింపచేస్తుందని సూచనలు వచ్చినప్పటికీ, ఈ ప్రదర్శనల దృష్ట్యా వాయిదా వేయాలంటూ అమె అభిమానులు నాయకత్వంపై వత్తిడి చేయడంతో శనివారం 12వ రోజుగా అమె దీక్ష కొనసాగింది.

ఇలా వుండగా నగరంలో మళ్ళీ పదంతులకు అస్కారం ఏర్పడింది. అక్కడ ఏదో జరిగిందని, ఇక్కడ ఏదో జరిగిందని పదంతులు ప్రబలడం, దుకాణాలు మూసివేయడం, అక్కడక్కడ జనం భయాందోళనలతో గడపడం కానవచ్చింది. అయితే ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరిగిన సమాచారం లేదు.

గార్లదిన్నె మండల సమావేశం

శింగనమల, జనవరి 22:

ఆత్రేయంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకిచ్చే 5 వేల పారితోషికం, యింతదాకా ప్రభుత్వం నుండి అందలేదని, యీనెల 17న పెనకచర్ల క్యాంపులో జరిగిన గార్లదిన్నె మండల సమావేశంలో పలువురు సర్పంచులు ఆరోపించారు.

గ్రామ సర్పంచులు సంవత్సరానికి 4వేలకు మించి వ్యయం చేయరాదన్న నిబంధనను ప్రభుత్వం ఉపసంహరించినందుకు సర్పంచులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెల్పుతూ పంచాయతి విస్తరణాధికారి కౌంటర్ సంతకం లేకుండా సర్పంచులకే అధికారినివ్వాలని సమావేశం తీర్మానించింది.

స్టేషనరీ కూడా కరువయ్యింది

శింగనమల, జనవరి 22:

అనంతపురం జిల్లాలోని మండలాలకు కంప్యూటర్గ్రాంటు విడుదలయినా సబ్ ట్రెజరీలో అట్టిస్ట్ చేయలేదని తెలుస్తోంది. ఇందువల్ల పాఠశాలలయందు పర్నీచర్ లేక, స్టేషనరీ లేక కడకు పేనిల్సు లేక పలు యిబ్బందులను నెడుర్కొంటున్నట్లు తెలుస్తోంది.

ఇదిలా వుండగా గార్లదిన్నె మండలానికి గత సంవత్సరం యీ గ్రాంటు క్రింద 19వేలదాకా విడులున్నా, అవి సబ్ ట్రెజరీలో అట్టిస్ట్‌గాక పోవటంతో కడకు తమ మండలంలోని పాఠశాలలు చిన్న మరమ్మత్తులు కూడా చేసుకోలేక పోయన్నాయని మండలాధీశుడు శ్రీ సి. ఉమామహేశ్వర్ వాపోతున్నాడు. ఇప్పటికైనా ప్రైగ్రాంటును రిలీజ్ చేయాలని అయన కోరాడు. (కం)

బస్సుకై వినతి

శింగనమల, జనవరి 22:

గార్లదిన్నె మండలంలోని కొప్పలకొండ, కొట్టాలపల్లి, కమలాపురం, కేశవాపురం, తెలితాండా గ్రామాలకు ప్రస్తుతం ఒకే ఒక్క ఆర్టీసీ బస్సు నడుస్తోందని, యిందువల్ల యీప్రాంత ప్రయాణీకులకు చాలా యిబ్బందిగా వుందని. అందువల్ల మరో బస్సును నడపాలని కోరుతూ యీనెల 17న జరిగిన గార్లదిన్నెమండల సమావేశంలో సర్పంచులు అధికారులను కోరుతూ తీర్మానం గావించారు.

అంతేగాక ఎర్రగుంట్ల, పెనకచర్ల కేశవాపురం క్రాసు, కోటంక. ఎన్. హెచ్7గుడ్డాలపల్లి క్రాస్, ఎగువపల్లి ప్రాంతాలలో ఆర్టీసీ బస్ షెల్టర్లను నిర్మించాలని కోరుతూ సమావేశం తీర్మానించింది. (కం)

బస్సు సౌకర్యం మిస్సేనా?

మాల్యాల, జనవరి 22:

మాల్యాల తాలూకాలోని ఒల్వంతపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేదు. మాజీ మంత్రి శ్రీ జీవన్‌రెడ్డిని గతంలో బస్సు సౌకర్యాన్ని కోరగా జగిత్యాల డిపో నుండి ఉదయం సాయంత్రం బస్సులు నడిచాయని తర్వాత కొద్దిరోజుల తర్వాత అగిపోయాయని, మళ్ళీ గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ రాజేశం గౌడ్‌కోరగా కొద్దిరోజులు బస్సులు నడిచాయని అ తర్వాత మళ్ళీ మామూలేనని యీ విషయం సంబంధిత అధికారులు గమనించి మా సమస్యను వెంటనే పరిష్కరించి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

పరారైన ఖైదీ దొరికాడు

ధర్మవరం, జనవరి 22:

బహిర్భూమికని వెళ్ళి గోడదూకి శుక్రవారం 16న ధర్మవరం సబ్‌జైలు నుండి పరారైన ఖైదీ మంగల వెంకటరాముడు 17న కిరిలో పోలీసులకు దొరికాడని అతనిని రిమాండుకు పంపినట్లు ధర్మవరం సిఐ భాస్కర్‌నాయుడు తెలిపాడు.

హాలీవుడ్‌లో జాతి వివక్ష

న్యూఢిల్లీ, జనవరి 22:

శ్వేత జాతివారితో పాటు నల్లవారి విషయంలో కూడా సముచిత మైన మర్యాదలతో న్యాయంగా మాడడం అనేది హాలీవుడ్‌లో యింకా పూర్తి స్థాయిలో జరగడం లేదు. అమెరికన్ సినిమా ప్రముఖుడు శ్రీ విలియం గ్రీన్స్ ఒక గోష్ఠిలో అ విషయం ప్రస్తావించారు.

"నల్లజాతివారి గురించిన కథలు అంతే వారికి అంతగా శ్రద్ధలేదు. వారు తీసే చిత్రాలలో ఒకవేళ కాస్తో కూస్తోవున్నా అవంతా తమ దృక్పథాన్ని కనుగుణంగానే మలచుకుంటారు. వాళ్లకి యిచ్చేవి అంకుల్ టాం, లావు పాటి నాయనమ్మ పాత్రలే. లేదా నల్లజాతి స్త్రీలో సెక్స్ కోరికలు వివక్షణ లేకుండా రేగుతాయనో, నల్లవాడి నేరస్థ మనస్తత్వమో తెరపై చూపిస్తారు.

ఈ కారణంచూసి వారిపట్ల అనుచితంగా వ్యవహరిస్తూ వుంటారు. ఇలా వక్రంగా చిత్రించడంవలన నల్లవారిలో కలవరం బయలుదేరింది. తమకు సినిమాలలో స్థానంలేదని గ్రహించారు. తమలవసరాలు, తమకు కలిగే ఆశాభంగాలు చెప్పుకునే సాధనంవారికి దూరమయింది.

1920–30 మధ్యకాలంలోను 1930-40లోను ఆస్కార్ మైకాక్స్ వంటివారు నల్లజాతివారి గురించిన చిత్రాలు నిర్మించారు. 1960లో నల్లవారి నిరసన వెల్లువచూశాక తెరపై నల్లవారిగురించిన సూతన రూపాలు ప్రదర్శనమవుతూ వచ్చాయి. క్రమంగా సాంఘికంనుంచి ప్రయోగాత్మకస్థాయికి యితివృత్తాలు మారుతున్నాయి.

రిచర్డ్ అటెన్‌బరో తీసిన "గాంధీ" చాలా మంచి ప్రయత్నంకాని వాణిజ్య మార్కెట్‌లో విలువలేక పోయింది. ప్రధాన పాత్ర 'స్టీవ్‌బికో' సు మధ్యలోనే చంపడం మార్కెట్ రాబట్టాలన్న దృష్టిలో జరిగింది. హాలీవుడ్ చిత్రాలు బాగా లాభాలు తెస్తాయి. సెక్స్, హింస మితిమీరి చూపిస్తారు. రసక విరగబడి చూస్తారు.

నల్లజాతివారి సినిమా పీరియడ్ స్థాయిలో వుంటుంది. ఎందుకంటే అది వారి వియోగం. సామాజిక సంస్కరణకు సందర్భించి వుంటుంది. కేవలం వినోదాత్మకంకాదు.

ప్రస్తుతం నల్లవారి సినిమాలు ముందుకుసాగడంలేదు. నేళ జనాభాలో మా సంఖ్య 4శాతంఅయినా మాకు సరయిన ప్రాతినిధ్యంలేదు.

మున్ముందు పరిస్థితి మెరుగయి నిజమయిన అ మెరికన్ సినిమా రూపొందుతుందని నా ఆశ. నల్లవాడు తెల్లవాడు యీరూపులు అంటు విడిగా ఎవరినిగురించి వుండడు".

శ్రీ గ్రీన్స్ 45 అంతర్జాతీయ అవార్డులు సాధించాడు. శ్రీ మోతిలాల్ నెహ్రూపై సినిమా తీద్దామనుకుంటున్నానని అయితే దానినంతగా నిధులు అందాలని సూచించాడు.

జమ్మూ ఘటనల్లో వేగుల వైఫల్యం

న్యూఢిల్లీ, జనవరి 22:

జమ్మూ – కాశ్మీర్‌లో గురువారం జరిగిన అవాంఛనీయ సంఘటనలు. అల్లర్లు జరిగే అవకాశం ఉందని గూఢచార శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముందుగా తెలియపరచడంలో విఫలమవడాన్ని కేంద్ర హోంశాఖ తీవ్రమైన విషయంగా భావిస్తోంది.

కేంద్ర హోంశాఖ అభిప్రాయాన్ని ఉన్నతాధికారులు రాష్ట్ర సి.ఐ.డి. (గూఢచార శాఖ)లకు తెలియజేశారు. సుమారు 5గంటలపాటు జమ్మూప్రాంతం అట్టుడికిపోయినా రాష్ట్ర నాయకులకు చాలా సేపటివరకు వాస్తవపరిస్థితి తెలియలేదు. ఆ 5గంటలకాలం కొంతమంది ప్రదేశాలు లోపించాయి. ఒక వర్గానికిచెందిన ఆందోళనకారులు హత్యలు, లూటీలు, దహనకాండలకు పాల్పడ్డారు.

ఊరేగింపులో కొందరు ప్రజలను చెప్పుతున్నారని కొందరు అంటున్నప్పటికీ ఊరేగింపు వల్ల ఏర్పడే పరిస్థితులు ఎలా ఉంటాయన్న విషయం రాష్ట్ర గూఢచారశాఖ గమనించ ముందుగా సంబంధిత అధికారులకు చెప్పలేకపోయిందని కేంద్రానికి సమాచారం అందింది.

అల్లర్లు జరిగే అవకాశం ఉందని గూఢచారశాఖ తగినంత సమయంగా చెప్పి ఉంటే అప్పులోపాటు, అనేక మంది ప్రాణాలను కాపాడడానికి అవకాశం ఉండేది. ఒక ప్రత్యేక వర్గం 'గురువారం' ఊరేగింపును నిర్వహిస్తున్నప్పటికీ దాని వల్ల పెద్ద ప్రమాదం లేదని గూఢచార శాఖ అధికారులకు ఇచ్చిన నివేదికలో పేర్కొంది. సామాన్యుడికైనా రొటీన్ తాత్కాలికంగా అలోచిస్తే ఉద్రిక్త పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని తెలుస్తుందని. అటువంటిది ఉన్నతాధికారులకు ఎందుకు తెలియలేదో అర్థం కావడంలేదని కేంద్ర హోంశాఖ అధికారులు అంటున్నారు.

రాష్ట్రంలో మతోన్మాదోద్రేకాలు ఇటువంటి అరాజకతకు సంఘటనలు జరిగే అవకాశం ఉంది కనుక తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందని మంత్రిత్వశాఖ అధికారులు రాష్ట్ర ఉన్నతాధికారులను కోరారు.

సుడిగుండాలలో పాక్ ఆర్థిక వ్యవస్థ

[illegible] జనవరి 22:

[illegible] వ్యవస్థ చాలా [illegible] నున్నదని దాంకు [illegible] పెల్లడించబడింది. [illegible]కు చాలా కష్టతరాల [illegible] 5.8శాతం పెరుగు [illegible] యీ పరిస్థితి తప్ప [illegible] యబడింది.

[illegible] పాంస-చివరి ఏడాదిలో [illegible] చాలా అస్వస్థతలో [illegible]లోటు 57.70 బిలియన్ [illegible]ంది. దరలు పెరిగాయి. మిగులు నిధులు 3.6శాతానికి తగ్గాయి. పెట్టుబడులు 16శాతం నుంచి 8.6 శాతానికి పడిపోయాయి. బకాయిల చెల్లింపులో లోటు యింకా పెరిగింది. [illegible] గణనీయంగా దిగజారిపోయింది. విదేశీ వనరుల నిరర రాబడులు 44.8 శాతానికి పెరిగాయి. ఎగుమతులు 24 శాతం పెరిగాయి.

ప్రత్తి, బియ్యం, జోస్ల, రోలు పారిశ్రామిక ప్రపంచంగా ఎగుమతి అయ్యాయి, దిగుమతులు 6883 మిలియన్లకు అందుకున్నాయి. అనగా 8.8 శాతానికి పెరిగాయి. ఎగుమతి-దిగుమతుల నిష్పత్తి 70.4 శాతానికి పెరిగింది. వాణిజ్యంలోటు 2,294మి. డాలర్లకు పెరిగింది.

సర్వెనెస్ శాతాలో లోటు 336మి. డాలర్ల నుంచి 348 మిలియన్ డాలర్లకు పెరిగింది. స్వదేశీ ఋణంలో లోటు 6.9శాతం పెరిగింది. వడ్డీ చెల్లింపులు అధికమయ్యాయి.

[illegible]ంటూరులో కాల్పులు

[illegible]పం, జనవరి 21: రక్షణ [illegible]విజన్‌లో కల మచుపల్లి ప్రధాన [illegible]న చింటూరు గ్రామంలో రైతు [illegible]సంఘ కార్యకర్తలకు (సిగ్నా [illegible]) పోలీసులకు మధ్య [illegible]ం సంఘర్షణగా పోలీసులు [illegible]పులో అడుగుడు పోలీసు [illegible]లో సహా 8 మంది గాయపడి [illegible]దకు అందిన ప్రాథమిక [illegible]బట్టి తెలుస్తోంది.

[illegible] పాశాల కథనం ప్రకారం [illegible]నాడు చింటూరులో జరుగు [illegible]లో రైతుకూలీ సంఘం కర [illegible] పంచిపెట్టుకుంటగానాంజరుగుతున్న [illegible]క్షిణ చింటూడు పోలీసులుఅడుపు [illegible]మకున్నారని అ రోజు కాకంగా [illegible]

గ్రెస్ కార్యకర్తలపై

[illegible] మిర్యాలగూడ, జనవరి 22:

[illegible]క్షాకి సుమారు 16 కి. మీ. [illegible]లోని చెట్టకల్లు గ్రామంలో [illegible] కాంగ్రెస్ (ఐ)కు చెందిన కార్యకర్తలపై తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు ఈనెల 18 ఉదయం జరిపిన దాడిలో ఒకరు తీవ్రంగా గాయపడగా మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. కాంగ్రెస్(ఐ)కి చెందిన శ్రీ ఇంజం రామకృష్ణారెడ్డి తీవ్రంగా గాయపడగా [illegible]మనియా ఆసుపత్రికి తరలించారు. మిగతా ముగ్గురు ఇంజం అనంత [illegible], రవీంద్రరెడ్డి, రాంరెడ్డిలను [illegible] ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి [illegible] చేస్తున్నారు.

[illegible] తెలుగుదేశంపార్టీకి చెందిన గ్రామ [illegible]ట్ శ్రీ బిట్టు వెంకటులు మరో 30 [illegible] కూడి గ్రామాయుధాలతో దాడిచేశారని [illegible] ఇంజం రామకృష్ణారెడ్డి, [illegible]పగా [illegible]రెడ్డి అనే ఇద్దరు [illegible]పగ [illegible]లు మధ్య భూమి తగాదా [illegible]లోంలో రాజకీయపార్టీల ప్రాబల్యం [illegible] దాడి జరిపినట్లు తెలిసింది. [illegible]కారులో ఉన్నారు. త్రిపు [illegible]ంచింది [illegible]లు కేసు నమోదుచేసి [illegible]తున్నారు. (స.వా)

గార్లదిన్నె మండల సమావేశం

శింగనమల, జనవరి 22:

ఆత్రేయంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకిచ్చే 5 వేల పారితోషికం, యింతదాకా ప్రభుత్వం నుండి అందలేదని, యీనెల 17న పెనకచర్ల క్యాంపులో జరిగిన గార్లదిన్నె మండల సమావేశంలో పలువురు సర్పంచులు ఆరోపించారు.

గ్రామ సర్పంచులు సంవత్సరానికి 4వేలకు మించి వ్యయం చేయరాదన్న నిబంధనను ప్రభుత్వం ఉపసంహరించినందుకు సర్పంచులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెల్పుతూ పంచాయతి విస్తరణాధికారి కౌంటర్ సంతకం లేకుండా సర్పంచులకే అధికారినివ్వాలని సమావేశం తీర్మానించింది.

పంచాయతీ కొళ్ళచెరువును మంచి నీటికోసం కేటాయించి, ఆటి గట్లపై సామాజిక అడవుల పెంపకం క్రింద చెట్లను పెంచాలన్న ప్రభుత్వ వుత్తర్వుల మేరకు కొన్నింటిని ప్రతిపాదించారు.

మండలంలో యీ దృశ్య శ్రవణ విద్యావిధానం క్రింద టి టి విలు మంజూరు అయ్యాయని సంబంధిత అధికారి వివరించారు. మండలంలోని అన్ని పాఠశాలలకు టీవీలు వచ్చేలా చూడాలని సర్పంచులు మండలాధీశుని కోరారు.

గార్లదిన్నె గుడ్డాలపల్లి, బూదేడు గ్రామాలలో యిళ్లస్థలాల పట్టాలు సమితుల కాలం నుంచి యివ్వలేదని గార్లదిన్నె సర్పంచ్ శ్రీఆనంతగిరిరెడ్డి అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో బోరుల మరమత్తులకు సర్పంచులు సంవత్సరానికి రెండువందలు వ్యయం చేయవచ్చన్న ప్రభుత్వ వుత్తర్వు గురించి, ఒకబోరు రిపేర్ కాలేక పంచాయతిలోని బోర్లుఅన్నింటికాయని గార్లదిన్నె సర్పంచ్ ప్రశ్నించారు. ఈవిషయంపై క్లారిఫికేషన్‌కై వ్రాయమని మండలాధికారులకు అధికారులను తెల్పాడు.

సమావేశానికి మండలాధీశుడు శ్రీఉమామహేశ్వర అధ్యక్షత వహించాడు. మండలాభివృద్ధి అధికారి శ్రీబాలసుందరం, యం.ఆర్.ఓ శ్రీకామేశ్వరరావు తదితర అధికార, అధికార్లు సర్పంచులు హాజరయ్యారు. (కం)

జనతాదళ్ నేతృత్వంలో మార్చి18న "చలో పార్లమెంట్"

(ఆంధ్రప్ర త్రికప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 22:

రాజీవ్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ మార్చి 18వ తేదీన పార్లమెంటుకు జనతాదళ్ నాయకత్వంలో గొప్ప ర్యాలీ నిర్వహించనున్నట్లు జనతాదళ్ ప్రధాన కార్యదర్శి శ్రీదార్శి ఫెర్నాండెజ్ వెల్లడించారు.

దేశంలో అవినీతి, అక్రమాలు, బోఫిడీలు, దురంతాలు, కుల మతవర్గ వైషమ్యాలు పెరిగిపోయి కలుషితమయిన వాతావరణం ఏర్పడిందని అయన వివరించారు.

శనివారంనాడు సాయంత్రం ఇర్కడ సారస్వత పరిషత్ హాల్ సోవలిస్టులు ఇతర ప్రగతి వాదులు జనతాదళ్‌లో ప్రవేశించే సందర్భంలో వారినుద్దేశించి శ్రీ దార్శి ఫెర్నాండెజ్ ప్రసంగించారు.

కాంగ్రెసు (ఐ) ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు పన్నిన తంతాణం అనన్న మైందని, కాంగ్రెసు (ఐ)కి ప్రత్యామ్నాయంగా జనతాదళ్ అవిర్భవించిందని శ్రీ ఫెర్నాండెజ్ అన్నారు. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్, ఆచార్య నరేంద్రదేవ్ డాక్టరు రామమనోహర్ లోహియా. గాంధిజిల ఆశయాలను జనతాదళ్ తీరుస్తుందని అయన చెప్పారు.

జనతాదళ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీవి. బాబూరెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్రదేశంలో వున్న సోషలిస్టులందరూ, ఇతర ప్రగతి వాదులు జనతాదళ్‌లో చేరడం ఈనాటి చారిత్రక కర్తవ్యంగా భావించి, అనేక మంది ఈ పార్టీలో చేరుతున్నారని అన్నారు.

దేశంలో పెచ్చు పెరుగుతున్న అవినీతి, అంచగాండి తనం, దారిద్రం, నిరుద్యోగం పోవాలంటే కాంగ్రెస్(ఐ) ప్రభుత్వాన్ని పడగొట్టాలని. అందుకు పితైక సాధనం "జనతాదళ్" అని అయన తెలిపారు.

యువకులు పెద్ద సంఖ్యలో జనతాదళ్‌లో చేరుతున్నారని, ప్రజల అశలను ఈ పార్టీ నిర్వర్తిస్తుందని అయన చెప్పారు. (సం)

ధర్మవరం డివిజన్‌లో భూమి పంపిణీ

ధర్మవరం, జనవరి 22:

ధర్మవరం రెవిన్యూ డివిజన్‌లోని కళ్యాణదుర్గం, డి.హీరేహాల్, రాయదుర్గం, గుత్తాది మండలంలో జరిగిన అజైన్‌మెంట్ కమిటీ సమావేశంలో 291.91 ఎకరాల భూమిని పంపిణీ చేయాలని తీర్మానించినట్లు అర్డీవి శ్రీవీరభద్రరావు తెలిపాడు.

కళ్యాణదుర్గం మండలంలో నిరుపేదలు చెందిన వ్యక్తికి 2.59ఎకరాలు, మైనారిటీలకు చెందిన వ్యక్తికి 4.55 ఎకరాలను, ప్రభుత్వ మిగులు భూములను 28 మందికి 56ఎకరాలను, డి.హీరేహాల్ మండలంలో ప్రభుత్వ మిగులు భూములను 7మంది షెడ్యులు 12.33ఎకరాలు, 5మంది బిసి లకు 7.20ఎకరాలు.

ఒక ఎస్.సి వ్యక్తికి 2.2ఎకరాలను పంపిణీ చేయాలని తీర్మానించినట్లు అయన చెప్పారు. డి. హీరేహాల్ మండలంలో 6మంది ఎస్.సి లకు, 25మంది బిసిలకు యిళ్ల స్థలాలను యివ్వాలని నిర్ణయించినట్లు, రాయదుర్గం మండలంలో 51మందికిపిసిలకు, 5మంది యితరులకు యిళ్ల స్థలాలివ్వాలని తీర్మానించినట్లు అర్డీవి తెలిపాడు.

కెమ్మూరు మండలంలో 28మంది పిసిలకు132.06ఎకరాలను, 14మంది యితరులకు 64.31ఎకరాలను, ఎస్.టి వ్యక్తికి 4.77 ఎకరాలను, షెడ్యులు వ్యక్తికి 4.86ఎకరాలు పంపిణీ చేయాలని తీర్మానించినట్లు శ్రీవీరభద్రరావు చెప్పాడు (సం)

83 శాతం పన్నుల వసూలు

జగిత్యాల, జనవరి 22:

కరీంనగర్ జిల్లాజగిత్యాలపట్టణంలో ఈ సంవత్సరం 83 శాతము పన్నులు వసూలు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీ అహ్మద్ జానుల్లా తెలిపారు.

మొత్తం డిమాండ్ 46 లక్షల రూపాయలు కాగా 38 లక్షల రూపాయల దాకా వసూలుచేసినట్లు అయన వివరించారు. గత కొన్ని సంవత్సరములనండి మొదటిసారి పన్ను వసూలు చేయలేనికాపున తాను ప్రత్యేక శ్రద్ధవహించి 4 లక్షల రూపాయల పన్నును అదనంగా వసూలు చేసానని శ్రీ అహ్మద్ జానుల్లా వెల్లడించారు.

వసూలుచేసిన పన్నుమీదనే పట్టణాభివృద్ధి యాజమాన్యం ఆధారపడి వుంటుందని కమీషనర్ స్పష్టంచేశారు.

జనాలుదారులు తమ తమ పన్నును గడువులోగా చెల్లించి పట్టణాభివృద్ధికై దోహదపడాలని శ్రీ అహ్మద్‌జానుల్లా విజ్ఞప్తిచేశారు.

సి.పి.డబ్ల్యు.డి. విశాఖపట్నం

ఈ దిగువ చూపిన పనికి గుర్తింపబడిన అర్హతగల కంట్రాక్టర్ల నుండి సీలుచేసిన టెండర్లను 13-2-89 సా. 3 గంటల వరకు భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వైజాగ్ సెంట్రల్ డివిజన్ నెం. III, సెంట్రల్ పి.డబ్ల్యు.డి. విశాఖపట్నం వారు కోరుతున్నారు.

వ.నెం.	పని పేరు	టెండరు ఫారంపెల రూ.	అంచనా విలువ రూ.	ధరావత్తు సొమ్ము రూ.	కాలపరిమితి
1)	వైజాగ్‌పట్నం, విశాఖపట్నం స్టీలుప్లాంటు కొరకునెట్టర్ VI&VIIలో 625 'బి' టైపు నివాసగృహాలు నిర్మాణము. ఉప పని : రూఫ్ ట్రీట్‌మెంటు చేయుట.	100+ సేల్సు టాక్సు	7.85,400	15,708	4 నెలలు

టెండర్లు అదేరోజు సా. 3.30 గంటలకు తెరవబడును. ధరావత్తు మొత్తమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విశాఖపట్నం సెంట్రల్ డివిజన్ నెం. III, సెంట్రల్ పి.డబ్ల్యు.డి, విశాఖపట్నం-26 వారి పేర్న పే ఆర్డరు/డిమాండు డ్రాఫ్టుద్వారా డిపాజిటు చేయవలెను. టెండరు ఫారము సరియు ఫారములకు రూ. 100+సేల్సుటాక్సు 6 శాతంచొప్పున కూడా చెల్లించి 10-2-89 సా. 4 గంటల వరకు ఏపని దినములలోనైనా ఆ దిగువ సంతకందారుని ఆఫీసు నుండి పొందవచ్చును.

పైతెలిపిన విషయం దరావత్తు సొమ్ము చెల్లించని కాంట్రాక్టర్ల టెండర్లు నిరాకరింపబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
విశాఖపట్నం సెంట్రల్ డివిజన్ III, సెంట్రల్ పి.డబ్ల్యు.డి, గాజువాక, విశాఖపట్నం-530026

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం. సి. 101 F.ICE CREAM/SC/VII తేది 12-1-89

సికింద్రాబాద్ వైల్వేస్టేషన్‌వద్ద ఏప్రిల్ 1989 నుండి కాంట్రాక్టు ప్రాంతంలోని కాంట్రాక్టును రెండు సంవత్సరములపాటు డిపార్టుమెంటల్ ఎంటరింగ్‌యూనిట్ వారిచే కమీషన్ పద్ధతి క్రింద అమ్ముడుబడుగాను పేడ పొందిన సంస్థల యొక్క "హోమోజనైజ్‌డు" ఐస్‌క్రీమును సరఫరాచేయుటకై తయారుదారుల నుండి సీలువేసిన టెండర్లు చీఫ్ కమర్షియల్ మేనేజర్ (కాటరింగ్), దక్షిణ మధ్య వైల్వే, వైల్ నిలయం, సికింద్రాబాదు వారిచే కోరబడుచున్నవి.

రెండు సంవత్సరములకు కాంట్రాక్టు విలువ సుమారుగా 6 లక్షలు. డివిజనల్ క్యాషియర్(పే), దక్షిణమధ్య వైల్వే, సికింద్రాబాద్‌వారికి చెల్లించవలసిన దరావత్తు సొమ్ము రు. 15,000/-

1) టెండరు ఫారములు వారిచేయబడుటకు ఆఖరు తేది 15-2-1989 మ॥ 1-00 గం. వరకు.
2) డివిజనల్ క్యాషియర్ (పే). దక్షిణ మధ్య వైల్వే, సికింద్రాబాద్ వారికి దరావత్తు సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేది 16-2-89 మ. 1-00 గం. వరకు.
3) టెండరు పంపుకొనుటకు ఆఖరుతేది 17-2-89 మ. 3 గంటలకు.
4) టెండరు తెరచు తేది మరియు సమయం. 17-2-89 మ. 3-30 గం. వరకు.

టెండరు ఫారములను (నిరిచేయబడవు మరియు [illegible] బడతాయి) డివిజనల్ క్యాషియర్ (పే), దక్షిణ మధ్య వైల్వే, సికింద్రాబాద్ వారికి టెండరుఫారము ఒక్కటికి రు.10/-లు చెల్లించి డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్(కాటరింగ్)దక్షిణమధ్యవైల్వే, సికింద్రాబాద్-500071 వారినుండి పొందవచ్చును. టెండరు ఫారములు పొందుటకు [illegible] క్యాషియర్(పే) దక్షిణమధ్యవైల్వే, సికింద్రాబాద్ వారిచే [illegible] పనిదినం ఎనిదినం పొందుటకువీలవును.

పూర్తి వివరాలను టెండరు ఫారములో సవివరంగా చేయబడినవి. టెండరు దాఖ్యుమెంట్లలో చూడవచ్చును.

(సం) చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
సికింద్రాబాద్

PUB 687/88-89

డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, హైదరాబాద్

సీల్ టెండరు నం. DPS/HRU/DISPOSAL/6/88-89/గడువు తేది 8-2-1989.

ఈ క్రింద క్రమంగా తెలిపిన పనికిరాని సామగ్రి [illegible] ఉన్న విధంగానే" అనుపద్రంతీవ అమ్మకంనకు సీనియర్ సర్వేస్ ఆఫీసర్, హైదరాబాద్ రీజినల్ యూనిట్, డైరెక్టరేట్ ఆఫ్ సర్వేస్ & స్టోర్స్, ఇసిఐఎల్ పి.వో, హైదరాబాద్-500762 వారిచే కోరబడుచున్నవి.

వివిధ పొడవులలోను, మరియు వైజులలోగల వైపు మ్యూజులవంటి మేగ్నెటిక్ మరియు నాన్-మేగ్నెటిక్ స్టెయిన్‌లెస్‌స్టీలు అయిలింగ్స్, డిస్కార్టులు. స్టాన్రికోడెడ్ ఐటంలు. రబ్‌షీట్లు వగైరా. ఇన్‌కోనెల్ స్క్రాప్. బాల్‌బేరింగ్ పగిలిన బిట్లెట్లు. అల్యూమినియం స్క్రాప్. ఎల్.ఎస్ డ్రమ్స్. పి.వి.సి. డ్రమ్స్, కాన్వాస్, ఫైల్‌స్టీల్, హెవీ మెల్టింగ్ మరియు వైట్ మెల్టింగ్ బిట్లు, గ్రాఫైట్ ఐటంలు, గోనెసంచులు. హెచ్‌డిపిఇ బిట్లు. ఎలక్ట్రికల్ స్క్రాప్. అల్యూమినియం / కాపర్ కండక్టర్ ఇన్సులేటెడ్ కేబుల్, జి.ఐ. స్క్రాప్, కాపర్‌స్క్రాప్, బ్రాస్‌స్క్రాప్, ఓపెన్‌వైరింగ్ అయిల్ వగైరా.

పై టెండరునకు సంబంధించి పనికిరాని సామగ్రి వివరాలు, అంద నియమనిబంధనలు గల సేల్ టెండరు ఫారంలను నెట్టు ఒకటికి రూ.30/- అక్కౌంట్సు ఆఫీసర్, స్టాక్‌యార్డ్ ఫ్యూయల్ కాంప్లెక్స్, హైదరాబాద్‌వారి పేర్న పోస్టల్ ఆర్డరుద్వారా చెల్లించి, టెండర్ పేపరులు మినహా అన్ని వనిరోజులందుమా ఉ. 10 నుండి మ. 3 గంటలకు అసిస్టెంట్ అక్కౌంట్సు ఆఫీసర్ (సేల్సు) న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, పి.వో, ఇసిఐఎల్, హైదరాబాద్-500762 నుండి పొందవచ్చును. టెండరు ఫారము పొందుటకు [illegible] క్యాషియర్(పే) దక్షిణమధ్యవైల్వే, సికింద్రాబాద్ వారిచే [illegible] పనిదినం ఎనిదినం పొందుటకువీలవును.

పూర్తి వివరాలను టెండరు ఫారములో సవివరంగా చేయబడినవి. టెండరు దాఖ్యుమెంట్లలో చూడవచ్చును.

(సం) చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
సికింద్రాబాద్

davp 645 (293) 88

Printed and Published for Nageswara Rao, Estates Private Ltd. by S. Nageswara Rao, at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-29. Editor: C.V. Rajagopal Rao, [Hyderabad], Chief Editor: S. Radhakrishna. Phones: Business: 68092, Editorial: 68037

చెవిటి విశ్లోకం

ట్రెలిఫోన్ మోగింది.

"హలో! కలియుగ నాయకుడు స్పీకింగ్!" అన్నాడు కలియుగ నాయకుడు, ఫోన్ ఎత్తి.

అవతలి కంఠం వకవకా నవ్వింది క.నా.కి కోపం వచ్చింది. "ఏంటా నవ్వు? ఎవరు నువ్వు?" అని గద్దించాడు.

అవతలి కంఠం నవ్వాపి, కంగారుపడింది "నేను సార్! మీసెక్రట్రీని" అంది.

"నీనవ్వుమాని గుర్తుపట్టలేకపోయ్యాను. కానీ నీ కంగారుచూసి గుర్తుపట్టేశాన్లే నవ్వింది ను వ్వే న ని, అస్సరే, నీనవ్వుకి కారణం ఏంటి? కారణంవుంటే చెప్పకపోయ్యావో, నీ ఉద్యోగం వెయ్యి వక్కలంవుతుంది, జాగ్రత్త!" అనిమళ్ళీ గద్దించాడు.

"ఏంలేదు సార్! మీరు ఫోన్‌లో మాట్లాడేటప్పుడు. స్పీకింగ్ అనటానికి బదులు స్లీపింగ్ అన్నారు, అందుకని!" మళ్ళీ నవ్వబోయాడు సెక్రట్రీ

"ఏం, తల తిరుగుతోందా?" క.నా మూడోసారి గద్దించాడు.

"అవును సార్! అందుకే మీకు ఫోన్ చేసి సెలవు అడుగుదామని!" రాత్రి పడని వస్తువేదో తిన్నాను సార్!..." అన్నాడు సెక్రట్రీ!

"అబద్ధం! తల తిరగుతున్నవాడెవ్వడూ నవ్వలేదు" క.నా అన్నాడు

"ఎమా అది కెరయడుసార్! నిజంగానే నాకు తలంతిరుగుతోంది" అన్నాడు సెక్రట్రీ

"మరేలా సవ్వగలిగావ్?" సందేహంగా అడిగాడు

"అదే, స్పీకింగ్ అనడానికి బదులు స్లీపింగ్ అన్నాడుకదా, అందుకు నవ్వొచ్చింది!" అన్నాడు సెక్రట్రీ రంపారి నవ్వుతూ.

"ఏం, సిగ్గాని చెప్పకొచ్చిందా? లేపోతే నాకింగ్లీషు తెలీదనుకున్నావా కోపం అలినయిలుంచాడు క.నా

"అబ్బే! నేనల్లా అనుకోలేదండి" కంగారుపడి అన్నాడు సెక్రట్రీ

"మరయితే, నేను తప్పుమాట్లాడతానని ఎట్లా అనుకున్నావ్?"

"అనుకోలేదు సార్! బహుశా నేనే తప్పుగా వినివుంటాను, బహుశా నాకు సరిగా వినపడలేదనుకుంటాను...

"అట్లాగా దారికి. నేనుచాలా స్పష్టముగా స్పీకింగ్ అన్నాను. స్లీపింగ్ అనిసిక్రెట్లా వినపడిందో నాకర్థంకాదు. బచ్చితంగా నీకు చెవుడొచ్చింది."

"అనుకుంటా సార్!...అందువలన నాకు సెలవు ఇప్పించండి సార్!" అన్నాడు సెక్రట్రీ దీనంగా.

"నేనుచెప్పానంతే! నెంవివ్వలేదు" చాలా తెలివిగా అన్నాడు క.నా.

"అదే సార్, చెప్పాడు అందువలన సెలవు ఇప్పించగలందుకు ప్రార్థిస్తున్నాను" దీనంగా అన్నాడు.

"తల తిరుగుతున్న వాడెవ్వడూ ఇంతసేపు మాట్లాడలేడు కాబట్టి నువ్వు చెప్పినేను వినినించుకోను. మళ్ళీ కాబట్టి- నువ్వు వెంటనే వచ్చేయాలి!" అన్నాడు ఫోన్ పెట్టేయబోయ్యా.

"సార్! సార్! సార్!" అన్నాడు సెక్రట్రీ.

"ఇంక ఎక్కువగా మాట్లాడకు. వెంటనే వచ్చేయి. అన్నట్టు, వచ్చేటప్పుడు చెవిటి డాక్టరు దగ్గరికెళ్ళిరా, లేపోతే పూర్కోను!" అని ఫోను పెట్టేశారు.

రెండు గంటల తర్వాత సెక్రట్రీ క.నా. ముందు నిలబడ్డాడు.

"ఏవన్నాడు డాక్టరు?" క. నా. ప్రశ్నించాడు.

"నాకు చెవుడులేదన్నాడండి డాక్టరు" సంతోషంగా అన్నాడు సెక్రట్రీ.

"నేను నమ్మను. నువ్వు మంచి డాక్టర్‌గగ్గరికి వెళ్ళండవు!" కసుబొసుబు ముడిని అన్నాడు క.నా,

"లేదుసార్! అతను మంచి చెవిటి డాక్టరు. మేమిద్దరం చిన్నప్పట్నుంచి స్నేహితులం. మువ్వయేళ్ళ తర్వాత ఇవాళే కల్సుకున్నాం. వెళ్ళగానే నేనే గుర్తుపట్టి కౌగిలించుకున్నాను. చాలా సేపు నేను తన స్నేహితుర్నని చెప్పితే విని, విందుకోలేదు. తర్వాత గుర్తుతెచ్చుకుని తనూ సంతోషించాడు" అన్నాడు సెక్రట్రీ.

"అయినా నేను నమ్మను!" అన్నాడు క. నా మొండిగా.

"అయ్యో! అతను నా చిన్ననాటి స్నేహితుడు సార్! మేం ఇద్దరం చిన్నప్పట్నుంచి ఒకే కాలవలో ఈది, ఒకే సైకిల్ ఎక్కి తొక్కాం, కాబట్టి అతను నాకు అబద్ధం చెప్పడు సార్!" చాలా గట్టిగా వాదించాడు సెక్రట్రీ.

"గట్టిగా మాట్లాడితే నేను వింటానను కోకు. నేను వినను. అతడు నీ స్నేహితుడైనా, నీకు అబద్ధం చెప్పవచ్చు" అన్నాడు క. నా.

"అయ్యో! అయ్యో, అయ్యో లేదు సార్. అతను అలాంటి వాడు కాదు సార్!" దీనంగా అన్నాడు సెక్రట్రీ.

"అ డాక్టరు మన ప్రత్యర్థి ముఠాకి కావలసిన మనిషి అయి వుండవచ్చు. నీకూ నాకూ మధ్య మనస్పర్థలు సృష్టించటానికి అట్లా చెప్పివుండవచ్చు అనండే నిజం, నాదగ్గర పనిచేస్తున్నట్టు అతనికి చెప్పావా లేదా!" అడిగాడు క.నా.

"చెప్పాను సార్! ఎలా, ఎక్కడ పనిచేస్తున్నావ్ అనడిగాడు సార్! మీ దగ్గర సెక్రట్రీగా పని చేస్తున్నానని చెప్పాసార్!" అన్నాడు సెక్రట్రీ.

"మరికనేం. అతనుచాలాకచ్చితంగా మన ప్రత్యర్థి ముఠాకి చెందినవాడే. నేను అనుకున్నదే నిజం. నేను చెప్పితే వినినించుకోవు. చెవిటి మీరోకం! నీకు నిజంగా చెవుడువుంది". అన్నాడు క.నా

"ఒప్పుకుంటా సార్, నాకు చెవుడుందని. అస్సరే సార్! చెవిటి మీరోకం" అన్నాడు. "అదేంటిసార్!" అన్నాడు. ఎవరికి చెవుడుంటే, వాళ్ళు తమకి తాము చెవిటి "మూ" లోకంలోనుకోవాలి నాకు చెవుడులేదు, నీకుందిగాబట్టి చెవిటి మీరోకం అన్నాను". అన్నాడు క.నా

"ఓహో! ఓహో!...మీరు చాలా గొప్పవారు సార్! నాకు చెవుడుతెప్పించిన ఘనత మీదే సార్! మీ మొండితనానికి, మీ వాక్‌దాతుర్యానికి నేను దాసోహం సార్!" అంటూ సెక్రట్రీ క.నా కాళ్ళమీద పడ్డాడు.

మూర్ఖ శిఖామణి

సత్యశోధన వృథాప్రయాసేనా?

శ్రీ వంగవీటి మోహనరంగారావు హత్యపై విచారణను సి.బి.ఐ జరపాలా, సి.బి.సి.ఐ.డి జరపాలా సుప్రీం కోర్టు న్యాయమూర్తి జరపాలా అని ఏడతెగని వివాదం కొనసాగుతోంది. ఎవరిమానాన వాళ్ళు ఆయావిచారణ సంస్థల బాగోగులు అతిశయోక్తులుగా ప్రకటిస్తున్నారు.

వివాదానికి మూలమూ, లక్ష్యమూ వివాదమే అయి నప్పుడు సాధారణంగా పబ్బుమైన అంశాలన్నీ తెరమరుగయిపోతాయి. ఎవరి విచారణసత్యాన్ని సమగ్రముగా వెలికి తేగలుగుతుంది అనే అంశంమీద వివాదం రేగుతున్నదంటేనే ఆయా విచారణ సంస్థలన్నీ తమ సాధికారతను కోల్పోయాయన్నమాట.

ఐతే మన సామాజిక, రాజకీయసంస్థలు తమ తమ సాధికారతను కోల్పోయాయన్నది కొత్తవిషయం కాదు. ఏరంగంలోఉన్నప్పటికీ రాజకీయపార్టీలన్నీకూడ మన రక్షణవ్యవస్థానా సంస్థలన్నింటినీ నిర్వీర్యం చేసి వేశాయి. అదునిక ప్రజాస్వామ్యపాలనకు మూడుమూర్తుందాలుగా చెప్పుకునే శాసనాధికార వ్యవస్థ, కార్యనిర్వహణవ్యవస్థ, న్యాయవ్యవస్థ మూడూకూడ తమ తమ స్థాయిల్లో సాధికారతను పోగొట్టుకుని, అశక్తసంస్థలుగా ప్రజల సంక్షేమంపట్ల ఆసహాయతను ప్రకటిస్తూనే ఉన్నాయి.

ఇప్పుడు చెలరేగుతున్న వివాదం కార్యనిర్వహణా వ్యవస్థలోని ఒక అంగానికి సంబంధించినది.

హామూలుగా పోలీసు వ్యవస్థకు శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యతతో పాటే నేరపరిశోధన బాధ్యత కూడ ఉంటుంది. పోలీసు అధికారులు నేరపరిశోధన చేసి న్యాయస్థానంలో నేరారోపణ చేయాలి. న్యాయస్థానం ఆ అరోపణపై వాదప్రతివాదనలు విని తీర్పు ఇవ్వవలసి ఉంటుంది.

ఐతే, భారత రిపబ్లికను పరిరక్షించడంలో పోలీసులు విఫలమైనందువల్లనే ఒక నేరం జరిగిందని భావించినప్పుడు ఆ నేర పరిశోధన బాధ్యతను మళ్ళీ ఆ పోలీసులే ఇవ్వడం సాధ్యంకాదు. అట్లాగే పోలీసులే నేరం చేశారని అరోపణ వచ్చినప్పుడు కూడ నేర పరిశోధన బాధ్యతను పోలీసులకు ఇవ్వడం సరదరదు.

ఇటువంటి పరిస్థితులలో నేరపరిశోధన బాధ్యతను ఒక స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థకు ఇవ్వాలనే ఆలోచన సహజంగానే వచ్చింది. పోలీసు యంత్రాంగంలో భాగాలే అయి కొంత స్వతంత్ర ప్రతిపత్తి గల సి.బి.సి.ఐ.డి, సి.బి.ఐలాంటివంస్థలు ఏర్పడ్డాయి. ఇవి మొత్తం మీద హోంశాఖ ఆధీనంలోనే ఉంటాయి.

మరోవైపు ప్రజా జీవితంలో ప్రముఖ స్థానాలలో ఉన్న వ్యక్తులపై నేరారోపణలు వచ్చినప్పుడు న్యాయమూర్తులచేత విచారణ జరిపించాలని 1952 కమీషన్ ఆఫ్ ఎంక్వైరీ ఆక్ట్ అదేశించింది. అల్లాగే విధి నిర్వహణలో భాగంగా పోలీసులపై వచ్చిన అరోపణలను విచారించేందుకు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్లకు అధికారాలు సంక్రమించాయి.

పైకి చూడడానికి ఇన్ని రకాల విచారణా పరిశోధనా లంగాలుఉన్నట్టు కనిపించినప్పటికి సమీప గతంలోచే కొన్ని ఉదాహరణలు చూస్తే ఈ అన్ని అంగాలు సత్యశోధనలో ఎలా విఫలమవుతున్నాయో అర్థమవుతుంది.

డిపార్టుమెంటల్ ఎంక్వయిరీఅనేది ఎప్పుడూ నిందితుడికన్న పైఅధికారే చేస్తాడుగనుక ఆ శాఖ ప్రతిష్టని కాపాడుకోవడం తన బాధ్యతగా ఆ అధికారి భావిస్తాడు గనుక ఇటువంటి విచారణలో తేలేదేమీ ఉండదు. నిజానికి ఇటువంటి సందర్భములో విచారణఅనేది జరగడం చాలాఅరుదు.

మెజిస్టీరియల్ ఎంక్వయిరీ విషయంచూస్తే అది బహిరంగ విచారణేగాని దీని నివేదికను బహిరంగంగా ప్రకటించనక్కరలేదు. అర్ డి ఓ స్థాయి అధికారి లేదా అంతకన్న పైజిల్లా అధికారి ఎప్పుడు ఎక్కడ విచారణ జరుపుతాడో బహిరంగంగా ప్రకటించి విచారణ జరుపుతాడు కాని నివేదికను పబ్లిక్ సంబంధిత సచివాలయశాఖకు పంపుతాడు. తర్వాత సంబంధిత శాఖే తీసుకోవాలనే నియమం ఉంటుంది. కనుక మెజిస్టీరియల్ ఎంక్వైరీలో ఏమి నిర్ధారణ జరిగిందో ఎవరికీ తెలిసే అవకాశం లేదు.

సి.బి.సి.ఐ.డి విచారణలో ఆ శాఖ నుంచి డి.ఎస్.పి. స్థాయిగల అధికారి సంబంధిత వ్యక్తులందరినీ విడివిడిగా కలిసి తనపై అధికారికి (సాధారణంగా జడికి) నివేదిక సమర్పిస్తాడు ఈ నివేదిక కూడా బహిరంగ నివేదిక కాదు గనుక అందులో ఏమి ఉన్నదో ప్రజలకు తెలిసే అవకాశం లేదు.

1985 సెప్టెంబరు 2 పొదుంటూరు కాజీపేట రైల్వేస్టేషన్‌లో యాదగిరిరెడ్డి అనే సబ్ ఇన్‌స్పెక్టర్‌ను ఎవరో కాల్చిచంపాడు. మర్నాడు ఉదయం అయన శవాన్ని ఒకేగింపుగా తీసుకువెళుతున్నప్పుడు అడుగడుగింపులోంచి కొందరువెళ్ళి ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం ఉపాధ్యక్షుడు, శిశువైద్యుడు డాక్టర్ రామనాథంను కాల్చిచంపారు. డాక్టర్ రామనాథంనుపోలీసులే చంపారని పౌరహక్కులసంఘం నుంచిఅమ్నెస్టీఇంటర్నేషనల్‌వరకూ అనేక సంస్థలు అరోపించాయి. ఈ హత్యను పరిశోధించే బాధ్యతను ప్రభుత్వం సి.బి.సి.ఐ.డి కి అప్పగించింది. ఇప్పటివరకు ఆ నివేదిక వెలువడలేదు.

ఇక సి.బి.ఐ విచారణ విషయానికివస్తే ఈవిచారణలోకూడా ఒక అధికారుడు బృందం సంబంధిత వ్యక్తులను కలిసి విచారణ జరుపుతుంది. నివేదికలోని ప్రధాన అంశాలను సి.బి.ఐ ప్రధానాధికారి లైట్ పెట్టదలుచుకుంటే పెట్టవచ్చును.

పెయిర్‌పాక్స్‌ను నియోగించి భారతీయుల విదేశీ బాంధవాలను పరిశోధించారనే అరోపణపైన సయ్యద్ మోడీ హత్యపైన సి.బి.ఐ జరిపిన పరిశోధనలు ఇంకా ప్రజల జ్ఞాపకం నుంచి చెరిగిపోలేదు ఉండవు. ఈ రెండు సందర్భాలలోను రాజకీయ ప్రయోజనాలను సాధించేందుకు విచారణ సంస్థలను వాడుకున్నారని విస్తృతంగా అరోపణలు వచ్చాయి. సి.బి.ఐ ప్రకటించిన నివేదికల్లోని అంశాలు ఆ అంశాలు అధారంగా న్యాయస్థానాలలో సమోదయిన కేసులు ఈ అరోపణలను బలపరుస్తున్నాయి

చాలాకాలంగా ప్రజాస్వామిక ఉద్యమపు కోర్కెలలో ఒకటిగా న్యాయమూర్తిచేత విచారణ జరిపించాలనేది ఉంటూఉండేది. మిగిలిన పరిశోధన సంస్థలన్నీ సాధికారతను కోల్పోయినప్పుడు న్యాయవ్యవస్థ చివరి ఆశగా కనబడడం సహజమే.

ఐతే ఈ న్యాయవిచారణలోకూడా నిష్పక్షపాతకరమైనవిగా పరిణమించడం ఒక దయాధ్యాగుతూ వస్తోంది. ఎమర్జెన్సీ అత్యాచారాలమీద దేశవ్యాప్తంగా సమగ్రమైన విచారణజరిపిన షా కమిషన్ నివేదికపై జనతాప్రభుత్వం ఏ చర్యా తీసుకోకముందే కూలిపోయింది, ఎమర్జెన్సీలో జరిగిన ఎన్‌కౌంటర్లపై విచారణ జరపడానికి ఏర్పడిన భార్గవా కమీషన్ అర్ధాంతరంగా విచారణను ఆపవలసి వచ్చింది.

కాగా శ్రీ రాజీవ్‌గాంధీ అధికారానికి వచ్చిన తరువాత 1952 విచారణ సంఘాల చట్టానికి చేసిన సవరణలతో విచారణ సంఘం నివేదికను పార్లమెంటులో గాని శాసనసభలో గాని బహిరంగంగా ప్రజల ముందు పుంటాలనేనిబంధన రద్దు అయిపోయింది. ఇక న్యాయ విచారణ జరిపించడం జరిపిస్తున్నామని ప్రకటించడం ఒక వేడాకోళంగా మారిపోయాయి.

శ్రీమతి ఇందిరాగాంధీ హత్యపై విచారణ జరిపిన థక్కర్ కమీషన్ నివేదిక ఇంతవరకు వెలుగు చూడలేదు. నిక్కుంలపై ఢిల్లీలో జరిగిన దమనకాండను విచారించిన రంగనాథ మిశ్రా కమీషన్ నివేదికలో నుంచి కొన్ని భాగాలే వెలుగులోకి వచ్చాయి. వాటి ఆధారంగా కూడ సరైన చర్యలు తీసుకోవడం జరగలేదు

చీటికీ మాటికీ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే శ్రీ ఎన్.టి. రామారావు ప్రభుత్వం ఈ విషయంలో మాత్రం అక్షరాలా కేంద్రం అడుగుజాడల్లోనే నడుస్తోంది. ప్రతి లాకప్‌మరణంపైన న్యాయ విచారణ జరుపుతానని ప్రకటించిన ముఖ్యమంత్రి కొద్ది రోజుల్లోనే అవాగ్దానాన్ని మరచిపోయాడు. ప్రఖ్యాతమైన మురళీధరన్ లాకప్ హత్యను విచారించిన శ్రీ రంగనాయకుల కమీషన్ నిర్ధారణలను శాసనసభలో ప్రవేశపెట్టి కూడా, కమీషన్ నిర్ధారించిన దోషులపై చర్యతీసుకోలేదు. తెలుగుదేశం ప్రభుత్వం నియమించిన కమీషన్ల సంఖ్యను, వాటి నివేదికలను, ఆ నివేదికల సిఫార్సులు అమలును పరిశీలిస్తే ప్రభుత్వపు చిత్తశుద్ధి ఎంత అనుమానాస్పదంగా ఉందో తెలుస్తుంది.

ఈ విచారణ సంఘాలలో పరిశోధనలో ఉన్న మరొక ఇబ్బంది మన శిక్షాస్మృతికి సంబంధించినది. మన శిక్షాస్మృతి ప్రకారం క్రిమినల్ నేరారోపణ అధికారం ప్రాసిక్యూషన్‌కు మాత్రమే ఉంటుంది. ఈ విచారణ సంఘాలన్నీ కూడా కేవలం నిజనిర్ధారణ సంఘాలే వీటి విచారణలోతేలిన అంశాలమీద ప్రాసిక్యూషన్ వారు కేసు నమోదుచేయాలి. సి.బి.సి.ఐ, సి.బి.ఐ కూడ ప్రాసిక్యూషన్‌లా వ్యవహరించవచ్చును.

కాని బాధితులకు, నిందితులకు స్పష్టమైన విభజన రేఖ ఉన్నదగ్గర ఏ విచారణసంస్థ అయినా ఎంత నిష్పక్షపాతంగా ఉండగలుగుతుందనే ప్రశ్న ఉదనే ఉంది.

మొత్తంమీద తేలేదేమంటే ఇవాళ విచారణవలసిందీ పరిశోధించవలసిందీ మన పాలన కార్యనిర్వహణ వ్యవస్థలలో ప్రవేశించిన చీడగురించి ఈ చీడ కొనసాగి పాలనాధికారానికి సంబంధించిన ఏ ఒక్క అంగంకూడా గౌరవించ దగినదికాదని ప్రజలు అనుకుంటే జరిగే పరిణామాలకు బాధ్యులు ఎవరు?

సత్యం సుందరమైనదేకాదు అప్పుడప్పుడుభయంకరమైనదిగా కూడాఉంటుంది సత్యశోధన నిష్పక్షిత్వకరోర పరిశ్రమమీదగాని సాధించలేని విజయాలు అలా సాధించిన సత్యం సూర్యప్రకాశం లాగ చంద్రకాంతి లాగ అజరామరంగా ఉంటుంది. మిత్ర శాత్రువుల ప్రయోజనం సమస్త విలువలను సంస్కృతిని శాశ్వతమైన దృష్టి ప్రమాణంలో జరుగుతూ వస్తోంది. ఎమర్జెన్సీ అత్యాచారాలమీద దేశవ్యాప్తంగా సమగ్రమైన విచారణజరిపిన షా కమిషన్ నివేదికపై జనతాప్రభుత్వం ఏ చర్యా తీసుకోకముందే కూలిపోయింది, ఎమర్జెన్సీలో జరిగిన ఎన్‌కౌంటర్లపై విచారణ జరిపించడం కోసం ఆస్థాపించారు. నిజాన్ని [illegible] కోసం పెనకడం మృగతృష్ణేనేమో!

— ఎన్. వేణుగోపాల్

ఆడశిశువులను హత్యచేసే 'సభ్య' సమాజం

శ్రీ శిశు విక్రయ నేటికీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న వ్యాధుల్లో ఒకటి. పాశ్చాత్య దేశాల ప్రజలు యీ దుర్గత బారినుండి బయటపడినప్పటికీ ప్రాచ్య సమాజాలు- ముఖ్యంగా భారతదేశం వంటి పోట్ల ప్రజల మనోప్రవృత్తిలో భాగంగానే యిది యిప్పటికీ మిగిలిపోయినట్లనిపిస్తుంది.

వేదభూమిలో 'మాయ' వ్యాధి!

శ్రీ పల్లె మన దేశంలో జరుగుతున్న ఉపద్రవ, విషమ బహిరంగ రహస్యమే. శ్రీని ఉన్నతంగా, దేవతగా అరాధించే ఈ సమాజంలోనే శ్రీకి కడస్థానం. నీటి బిందువులు చూసి బతుకున్నాయి. శ్రీ లేనిదే పురుషునికి పవిత్ర కర్మలకు అర్హత లేదని నమ్మే ఈ వేదభూమిలోనే శ్రీ అవాంఛనీయమయిన, వర్జింపదగిన ప్రాణిగా భావింపబడుతున్నది. కొందరు భావిస్తున్నట్టు ఇది శ్రీ కేవలం ఆర్థిక స్వాతంత్ర్యంలేని పరాధార జీవితం గడుపునది కావడమేనో, లేదా పురుషాధిక్య సమాజము కావడం వల్లనేనో మాత్రమే కాదు. ఇది రెండూ అర్థసత్యాలో పావు సత్యాలో మాత్రమే కావచ్చు.

అనేక తరాలుగానో, శతాబ్దాలుగానో అనుపంక్తికంగా జీర్ణించిన మన ప్రవృత్తం "మాయ వ్యాధి" గానే దీనిని మనం భావించాలి.

ఆడపిల్ల పుట్టుకను సమాజం అంగీకరించలేని యీ దుస్థితి ఏనాటిది? ఎప్పుడుఏకారణాన ప్రారంభమయింది? ఈ శెల్లం చిక్కాదిప్పడానికి, దాపలాలు ఏరడానికి యిదిసందర్భంకాదు.అయినా నేటికీ ఆడజన్మను మనం అంగీకరించలేక పోతున్నామని, ఆధునిక ప్రపంచ చరిత్రలో స్వేచ్ఛా, ప్రజాస్వామ్య విలువలకు పెద్దగా అవిచ్ఛిన్నమవుతున్న మనదేశంలో "శ్రీ శిశువు"ల హత్యలు నిరంతరంగా సాగిపోతున్నాయనిచెప్పారి

మనం గడచి వచ్చిన 1988వ సంవత్సరం లుంబుకు తిరుగులేని దుజువులను, సాక్ష్యాధారాలను మన ముందు పరిచే వెళ్ళింది!

తల్లిప్రేమ తెగినక్షణానే...

తనానికి ఒక్క ఆడపిలుసునయినా బతకనీయకుండా వంశపారంపర్యం. కుటుంబంలో పుట్టిన ప్రతి ఆడపిల్లనూ పుడుటలోనే చంపించివేస్తూ వచ్చిన- శాసనసభ్యుడు శ్రీ బిజేంద్రసింగ్ కుటుంబం ఉదంతం యీ మధ్య అలోచనను రేపింది. తన తరంలో తాను పైతం స్వయంగా ఒకరి తదువాత ఒకముగా తనకు పుట్టిన ఐదుగురు ఆడపిల్లలను కేవలం ఆడపిల్లలయిన కారణాన తల్లిప్రేమతెంచిన క్షణానే బయటకు తెచ్చి పనివాళ్ళచేత కిరాతకంగా చంపించిన యీ నిశ్చష్టుడు రాజస్థాన్ పాంథపక్షపార్టీ సభ్యుడుగా శాసనసభలో ప్రజాస్వామ్య చట్టాలు రూపొందిస్తున్న మన నాయకుడు! ఈ ఉదంతం పత్రికలకెక్కి బయటకొచ్చినప్పుడు శాసనసభలోను బయట కూడా పెద్దఎత్తున అందోళన చెలరేగినా, గాంధేయనీతాంతాలు వల్లించే అయన చనిపోవడంలు దిగ్భ్రమ కలిగించింది. తన తరంలో తాను పైతం స్వయంగా ఒకరి తదువాత ఒకముగా తనకు పుట్టిన ఐదుగురు ఆడపిల్లలను కేవలం ఆడపిల్లలయిన కారణాన తల్లిప్రేమతెంచిన క్షణానే బయటకు తెచ్చి పనివాళ్ళచేత కిరాతకంగా చంపించిన యీ నిశ్చష్టుడు రాజస్థాన్ పాంథపక్షపార్టీ సభ్యుడుగా శాసనసభలో ప్రజాస్వామ్య చట్టాలు రూపొందిస్తున్న మన నాయకుడు! ఈ ఉదంతం పత్రికలకెక్కి బయటకొచ్చినప్పుడు శాసనసభలోను బయట కూడా పెద్దఎత్తున అందోళన చెలరేగినా, గాంధేయనీతాంతాలు వల్లించే అయన చనిపోవడంలు దిగ్భ్రమ కలిగించింది.

తెలుగింట "ఆడబిడ్డ"కు పడ్గగింజ ప్రాణగండం!

ఒక రాజస్థాన్ మాత్రమే కాదు దేశమంతటా శ్రీ శిశువులపట్ల ఈ అమానుష వైఖరితాత్కాలికంగా సాగుతున్నదే మన రాష్ట్రంలో వైశాఖ అడశిశువు పుట్టిన 'వెంటనే గొంతులో పడ్డగింజ వేసి క్రూరంగా చంపే రివాజు సర్వసామాన్యమై సాగిన కాలం చెనుకటి తరం వారికి తెలిసిందే. ఇదే పద్ధతిని అస్తికి లేక లేక వారసుడు పుట్టినపుడు దాయాదులు కూడా రహస్యంగా అనుసరించడం అరోజుల్లో తరచు జరుగుతూండేది. కుటుంబాలలో మాత్రమే గోప్యముగా సాగుతూండే ఈ ఆచారం ఈనాటికీ మన కుటుంబాలలో అడపిల్లల పట్ల-కనీసం మాటమాట గ్రామాల్లో-రగడంలేదని చెప్పగల ధైర్యం మన ఏన్నదా? అడపిల్లలను పుట్టిన వెంటనే పీవుడి పేరు మీద జమకట్టి గ్రామపుడుపుల ఉమ్మడి ఆస్తిగా వదిలే 'జోగిని' వ్యవస్థ, మన దృష్టికివచ్చి అరాతీయడం సాగాక కరీంనగర్ నుండి నెల్లూరు వరకు ఎన్ని జిల్లాలలో ఎన్నేసివందలఎంతాలు వెలికివచ్చాయో నిన్న మొన్నల మనం చూడలేదా? పడ్డగింజపేసి ప్రాణాలతీసే కిరాతక పద్ధతికి సమాంతరంగా కొంతలో కొంత మానవతా విధిగానే అడపిల్లను దోగిని చేసే విధానం అమలులోకి వచ్చి వుండవచ్చునా?

ఏ దేశమేగినా - వదలని జాడ్యం!

అడపిల్ల స్థానం నేటికీ మన సభ్యసమాజంలో లుంతకన్న మిన్నగా లేదు. అడపిల్లను కంటున్న కోడలి అగచాట్లు అత్తింట చూడవలసి వస్తున్నదే. కేవలం మగబిడ్డకు జన్మనివ్వలేకపోయిన కారణానే భార్య మీద భార్యలను తెచ్చుకుంటున్న పురుషులు వారినందుకు ప్రోత్సహిస్తున్న తల్లులు యీ సమాజంలో యింకా ఆచరణ పొందగలగడానికి కారణం ఆడబిడ్డ అవిశాపమని, మగబిడ్డ కుటుంబానికి ఏడుగడ అని పాడుకునివున్న భావమే. అమెరికా వంటి దేశాలకు వెళ్ళిన భారతీయ స్త్రీలుసైతం ఆడపిల్లలు పుట్టకుండా నిరోధిస్తున్నారని తమ గర్భస్థ పిండాలు స్త్రీశిశువులని వైద్య పరీక్షలలో నిర్ధారణలయి స్వేచ్ఛాన్ హత్యలకు పాల్పడి ఆ పిండాలను గర్భంలోనే కడతేర్చుతున్నారని న్యూయార్క్ టైమ్స్ పత్రిక మొన్న 24 తేది సంచికలో ఒక సవివరమయిన నివేదికను ప్రచురించడం మనం గమనించవచ్చు.

ఆధునిక వైద్యప్రక్రియలలో సింహదళంలోనే గర్భస్థ శిశువు లింగనిర్ధారణ చేసే ఉమ్మనియోసెంటిసిస్ వంటి విధానాలు యిప్పుడు మన స్త్రీలు తమగర్భస్థ పిండాల గురించి సాధ్యతంగా తెలుసుకోడానికి వీలు కలిగిస్తున్నాయి. స్త్రీశిశువు పుట్టకోయేదిడ్డ అన శిశువు అనితేలిన అధికారిక సందర్భాలలో అదిడ్డ శిశువులోనే కడతేర్చబడుతున్నదని యిటీవల పరిశీలనలో వెల్లడయింది. లాంటి వంటి పోట్ల వీధికాకలిగా శిశువుల్ని లుగా వెలసిన "అమ్నియోసెంటిసిస్" పరీక్ష కేంద్రాలను క్రమబద్ధం చేసేందుకు, గర్భస్థ స్త్రీ శిశువుల హత్యలను నివారించేందుకు ప్రజలు పత్రికల ఆందోళనపై మహారాష్ట్ర శాసనసభ చట్టం తీసుకురాక తప్పలేదు ఈ ఆందోళనకు తలవాగ్గి కేంద్ర మంత్రులు సైతం ఒక ముస్తాయిదా చట్టాన్ని రూపొందించి రాష్ట్రాలు అభిప్రాయానికి నివేదించినట్లు వార్తలున్నాయి.

స్త్రీశిశువులపట్ల యానిరాదరణ, యీ క్రౌర్య, యీహంతక స్వభావం మన సమాజానికి ఎప్పుడు ప్రారంభమయింది? ఏనాటి ఏ సామాజిక పరిస్థితులలో దీని అవశ్యకత ఏర్పడి కొనసాగుతున్నది? ఇప్పటికీ ఒక సామాజిక దురాచారంగానే మన నరనరాలా జీర్ణించివున్నయీ అడశిశుహంతక స్వభావం చట్టాలతో సమసిపోతుందా? సామాజిక శాస్త్రజ్ఞులు లోతుగా అధ్యయనం చేయవలసిన అంశాలే. ఇవన్నీ-వరకట్నదురాచారాలకు కాదు "కన్యాశుల్కం" కాలంలోకూడా స్త్రీని, స్త్రీశిశువులను బారంగానే అదొక అరిష్టంగానే యీసమాజం భావించింది.

ఇందుకు సరైన కారణాలు అన్వేషించి తెలుసుకోకుండా నేటిస్త్రీసమస్యల నివృత్తి కూడా సాధ్యంకాదేమో!?

— జి. వియల్

లేఖలు

POST BOX

పరీక్షా కేంద్రం

అర్యా! కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలంలోని పెదపాడు గ్రామంలో గల చిల్లా ప్రభాదుపిక్షన్ హైస్కూలులోని పదవతరగతి విద్యార్థులు ఉద్యోగులకు గత పది సంవత్సరాలు క్రితంనించి పబ్లిక్ పరీక్ష కేంద్రంగా పోవడంతో వాళ్ళు ప్రక్క గ్రామమైన రామంకిలో గల హైస్కూలులో పబ్లిక్ పరీక్షలు వ్రాయవలసి వస్తోంది అప్పుడు వాళ్ళు పడే బాధలు ఇంకా అంతాకావు, కాబట్టి సంబంధిత విద్యాధికారులు గతంలో జరిగిన విషయాలను మళ్ళీ మా గ్రామములోని ఈ పాఠశాలకు పబ్లిక్ పరీక్ష కేంద్రంను తక్షణమే ఏర్పాటు చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

సిహెచ్ కృష్ణమోహన్, కవిలేశ్వరపురం-521246 (కృష్ణా)

ఆర్షసేవా సమితి

అర్యా! ఏర్పాటులో సన్నోన్నత్త సమాజములున్నవి. వానిలో "ఆర్షసేవా సమితి" ఒకటి. ఆ సమితి అధ్యక్షులు శ్రీ గరిమెళ్ళ వెంకటేశ్వరరావు, కార్యదర్శి శ్రీ కాడినాథ సుందరరామయ్య; సమితి సభ్యులు ప్రదక్షిణలకు దోహదము చేసే నిలయం, సదనం అనే వానిని పాటిస్తూ ప్రజాపాలనకుడు లక్ష్మి కార్పణ్యములు గల పండితులచే పురాణ-ధర్మవ్యాఖ్యాన కాలక్షేపములు జరిపిస్తూ అన్న సహోదరభావం అవిరళ కృషి కావిస్తున్నారు. జనకల్యాణ కాంక్షులగుజనులు అట్టివారినిఆదర్శంగా గొని దర్శనక్షణ కార్యక్రమాలు జరుపగలందులకు పత్రికా ముఖంగా ప్రార్థిరులు...

శ్రీ కంచి కామకోటి స్వామి వారి శిష్యులు, ఉపన్యాసకులనిని, పౌరాణిక రత్న ఏట్లా సీతారామాంజనేయ శాస్త్రి నారాయణ సదనం పెదపాడు (ప.గో) 534437.

రిజిస్ట్రేషన్ ఖర్చులు

అర్యా,రాష్ట్రప్రభుత్వంస్టాంపుడ్యూటీ విషయంగా పెంచడంవలన భూమి విక్రయాలు జరగడంలేదు కొత్తరేట్లు ప్రకారం ఎకరానికి 5వేల రూపాయలకుపైగా రిజిస్ట్రేషన్ ఖర్చులు క్రింద అవుతుంది. ఇంత అధికవ్యయంతరిచలేక కొంతమంది కొన్నభూములు కూడ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం లేదు ఫలితంగా స్టాంపువెండర్లు లేఖరులు జీవనవృత్తికూడ పోయినది కేవలంపేద మధ్యతరగతివారికి ఇన్ని రకాల విధానాలు అధికంగా మొత్తంలో పైతులవర్తనుండి ఫీజు వసూలుచేయడం ధర్మంకాదు భూస్వాములకు మేలుచేయడానికే రాష్ట్రప్రభుత్వం స్టాంపుడ్యూటీని పె

విశ్వదర్శనం

భుట్టో షహీద్ కాదా?

కోర్టు విధించిన శిక్ష ప్రకారం జుల్‌ఫికర్ అలీ భుట్టో పదేళ్ల క్రితం ఉరితీయబడ్డారు. ఈయన పాకిస్తాన్ ప్రస్తుత ప్రధాని శ్రీమతి బెనజీర్ భుట్టోకు తండ్రిగారని అందరికీ తెలిసినదే. భుట్టోను నేరస్థుడుగా ఆరోపించి ఉరి తీసినప్పటికీ, అమరవీరునిగానే పాక్ ప్రజలు, పత్రికలు కూడా పరిగణించి గౌరవించడం జరుగుతోంది. అయితే ఈ మధ్య ఒకాయన బయలుదేరి భుట్టో అమరవీరుడెలా అవుతాడంటూ వివాదం లేవదీశాడు. ఈయన పేరు ముఫ్తి మొహమ్మద్ హస్సేన్ నయీమి. 'జామియానయీమియా' అనే మత సంస్థకు ఈయన నాయకుడు. భుట్టోను అమరవీరునిగా పరిగణించడానికి వీలులేదంటూ ఈయనగారు కోర్టుకెక్కాడు.

ఇస్లాం మత విశ్వాసం కలిగి వుండి, ఇస్లాం మతం పరిరక్షణ కోసం భుట్టో ప్రాణ త్యాగం చేయలేదని, ఖుర్ ఆన్ అనుసరించి ఇస్లాం మతం కోసం ప్రాణం త్యాగం చేసినవాడే అమరవీరుడవుతాడని ఈ నయీమిగారు వాదిస్తున్నారు. పైగా దేశంలోని అత్యున్నత న్యాయస్థానం క్రిమినల్ అభియోగంపై ఉరిశిక్ష విధించబడిన వ్యక్తిని అమరుడనడం అసంగతమని ఆయన అన్నారు.

1972-77 మధ్యకాలంలో జుల్‌ఫికర్ అలీ భుట్టో పాకిస్తాన్ ప్రధానిగాను, అధ్యక్షుడు గాను వున్నారు. సైనిక తిరుగుబాటు జరిగి జనరల్ జియా ఉల్‌హక్ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రిమినల్ కేసు బనాయించి భుట్టోను ఉరి తీయించారు. భుట్టో 1979లో ఉరి తీయబడ్డారు.

బెనజీర్ భుట్టో ప్రధాని పదవిని స్వీకరించినప్పటి నుంచి, పత్రికలు స్వర్గీయభుట్టో 'షహీద్'(అమరవీరుడు) అని కీర్తించడం మొదలిపెట్టాయి. భుట్టో అణచివేయబడ్డ పేదల కోసం, ప్రజాస్వామ్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడని ఈ పత్రికలు, పీపుల్సు పార్టీ వారు కొనియాడటం ప్రారంభించేసరికి, ప్రత్యర్థులు భుట్టోను విమర్శించడం ఎక్కువైంది.

నయీమి ఇప్పుడు లాహోర్ హైకోర్టులో ఈ సమస్య మీద కేసు పెట్టారు. ఈయన తరఫున వాదిస్తున్న లాయరు ఖవాజా అబ్రార్ మజల్ చిక్కుల్లో పడ్డారు. ఈ కేసు వాదిస్తే ప్రాణాలు తీస్తామంటూ బెదిరింపు లేఖలు వస్తున్నాయని ఈ లాయరు చెప్పారు. ఈ కేసుపై తీర్పు ఎలా వుంటుందో మరి?

అమెరికా దురాగ్రహం

భారతదేశంలోని రూట్లలో ప్రయాణాలు చేయడానికి భారత ప్రభుత్వం రష్యావిమానాలను అద్దెకు తీసుకుంటోంది. ఈ విషయమై ఉభయదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ సంగతి తెలుసుకున్న అమెరికా కంపెనీలు కోపంతో ఊగిపోతున్నవట. అంతేకాదు, రూబుల్ మారకంపై గాక రూపాయి మారకంతో రష్యా విమానాలు కొనడానికి కూడా నిర్ణయమైంది. ఇది కూడా అమెరికన్ల కినుకకు కారణమైంది.

ఇప్పటి వరకు బడుగుదేశాలు విమానరంగంలో పాశ్చాత్యదేశాలతోనే లావాదేవీలు పెట్టుకుంటున్నాయి.సోషలిస్టు దేశాల జోలికి ఇంతవరకూ పోలేదు. విమానాలంటే రేట్లు చాలా ఎక్కువ. వీటి ద్వారా అమెరికా, తదితర ఐరోపా దేశాలు విపరీతమైన లాభాలు సంపాదిస్తున్నాయి. భారతదేశం ఇప్పుడు తన దేశంలోని అంతరంగిక సర్వీసుల అవసరాలకు రష్యావైపు మొగ్గు చూపడం [illegible] దెబ్బపడినట్టయింది. యుద్ధ సామగ్రి, యుద్ధ విమానాలు కొనుగోలు చేయడం చాలాకాలం క్రితమే ప్రారంభమైంది.

ఇప్పుడు పౌరవిమానాలను కొనడంగాని, అద్దెకు తీసుకొనడం గాని ఇదే ప్రథమమని చెప్పాలి. భారత ప్రభుత్వ వైఖరి విచారకరమైనదని అమెరికా విమాన సంస్థలు వ్యాఖ్యానించినట్లు 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక వ్రాస్తోంది. ఏ బడుగుదేశమైన ఎయిర్‌బస్ కొంటే చాలు ఐరోపా కంపెనీలు గగ్గోలు పెడతాయి. ఒక వేళ కొంటే వందలకోట్ల డాలర్లు ఖర్చుపెట్టి తమ వద్దనే కొనాలని ఈ కంపెనీలు కోరుకుంటాయి. విమానయాన రంగంలో ప్రపంచంలో తమదే పైచేయిగా వుండాలన్నది ఈ పాశ్చాత్య కంపెనీల వాంఛ. పాశ్చాత్య కంపెనీలు తమ స్వప్రయోజనాలతో ఆలోచిస్తుంటే, భారత్ వంటి బడుగు దేశాలు తమ జాతీయ ప్రయోజనాలను గురించి ఆలోచించుకొనడంలో తప్పులేదు కదా!

రెండు నాల్కల ధోరణి

అమెరికన్ల వైఖరి నూటేగా వున్నట్లు పైకి కనబడుతుంది. కాని, అది నిజంకాదు. రెండు నాల్కల ధోరణి వీరిలో బాగా వుంది. ద్వంద్వ విధానం అనుసరించడంలో వీరికి వీరే సాటి.

లిబియాలో రసాయనిక ఆయుధాల కర్మాగారం వున్నదని, దానిపై దాడి చేసి నాశనం చేస్తామని అమెరికా నాయకులు ఎన్నో ప్రకటనలు చేశారు. ఈ చర్యతో సంబంధం లేదని బుకాయిస్తూనే లిబియాకు చెందిన రెండు విమానాలను కూల్చివేశారు. ఈ దాడి పట్ల ప్రపంచ దేశాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. అయినా లిబియాపై మళ్లీ దాడి చేసే అవకాశాలున్నట్లు అమెరికా నాయకులు చెబుతూనే వున్నారు. మళ్లీ దాడి చేస్తే పశ్చిమాసియాలో శాంతికి విఘాతం కలుగుతుందని అమెరికాతో స్నేహంగా వుండే 'నాటో'దేశాలు కూడా చెప్పాయి. దీనితో వాషింగ్టన్ నేతలు వెనుకంజ వేసినట్లు కనబడుతోంది.

'లిబియాలోని రసాయనిక ఆయుధాల ఫ్యాక్టరీపై దాడి చేయాలన్న తలంపులేనేలేదు' అంటూ అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ ఇప్పుడు చెబుతున్నారు.

లిబియాపై దాడి గురించి మిత్రరాజ్యాలతో సంప్రదిస్తామని రీగన్ కొద్ది రోజుల క్రితమే చెప్పారు. ఇప్పుడలాంటిదేమీ లేదంటూ మాటమార్చారు. 'అమెరికా దాడి చేయబోతున్నదంటూ లిబియా నాయకుడు గడాఫీ మాత్రమే గగ్గోలు పెడుతున్నారు. కాని మాకు అలాంటి ఆలోచనలేదంటున్నాము కదా,' అన్నారు రీగన్. దీన్ని బట్టి ప్రపంచ దృష్టిని మళ్లించడానికి అమెరికా నాయకులు సమయానుకూలంగా స్లేటు ఫిరాయిస్తుంటారని అర్థమవుతోంది.

పాక్ అణుబాంబులు

పాకిస్తాన్ అణుబాంబు తయారు చేసిందని, అనేక దాఖలాలు వెల్లడవుతున్నాయి. అణుశక్తిని తాను శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగిస్తున్నానని, పాక్ ప్రభుత్వం ఎంతగా బుకాయిస్తున్నా, అది అణుబాంబులు ఉత్పత్తి చేస్తుందనడానికి వచ్చిన ఆధారాలు ఉన్నాయి. ఫ్రాన్స్ వంటి దేశాలలోని ప్రైవేట్ కంపెనీల నుంచి రహస్యంగా సామగ్రిని సరఫరా చేయించి ఏర్పాట్లు చేసుకున్నదని విదితమవుతోంది.

ఇలా వుండగా ఒక అణుబాంబు పరీక్షను చైనాలో జరిపిందంటని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నట్లు వార్తలొచ్చాయి. ఇదివరకే కొన్ని అణుబాంబులు తయారుచేసి అమెరికా ఎఫ్-16 విమానాల ద్వారా ప్రయోగాలు చేయించిందని పాశ్చాత్య అధికారి వర్గాలవారు తెలిపారు. ఇప్పుడు తాజాగా పాక్ అణుబాంబును పెట్టడానికి చైనా తోడ్పడుతున్నట్లుగా సమాచారం వచ్చింది. చైనాలోని లాప్‌నార్ గోధన స్థావరం నుంచి పెట్ట చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అణుశక్తిసంస్థఅధిపతి అబ్దుల్‌ఖాదర్‌ఖాన్ గత ఏడాది నవంబరులో బీజింగ్ పాక్ అణుబాంబు పెట్టకు సన్నాహాలు చేయడంపై చైనా నాయకులతో చర్చలు జరిపినట్లు తెలిసింది. పాక్ ప్రధాని శ్రీమతి బెనజీర్ భుట్టో త్వరలో చైనా వెళ్ళనున్నారు, అప్పుడు పాక్ అణుబాంబు పరీక్షకు ఏర్పాట్లు జరిగి నిర్ణయం జరుగుతుందనుకుంటున్నారు.

నా తన మొదటి అటంబాంబును 1966 లో పరీక్షించింది. ఆనాటి నా అటం, హైడ్రోజన్ బాంబులను పెద్ద సంఖ్యలో ఉత్పత్తి చేసింది.

డెయిలీ సీరియల్

రావినూతల సువర్ణాకన్నన్

భువనతరంగిణి

69వాడు నా మనవడని తెలిశాక పొంగిపోయాడు. ఆమెను పెళ్ళాడే అదృష్టం తనకుందని ఆనందించాడు కానీ ఆమె ఎవర్నో ప్రేమించిందని తెలిసి కృంగిపోయాడు.

మానసికంగా కృంగిపోయిన వాడి మనసు తెలుసుకున్నాను అనునయించి.

కానీ నాకూ మరోదారి కనిపించలేదు ఎవరినో ప్రేమించిన పిల్లతో —

"మా అన్నాయి నిన్ను ప్రేమించాడు, కాబట్టే నువ్వు మావాణ్ణి చేసుకో" అని అన్నంగదా అందుకే పూరుకున్నాను. వాడిని ఎన్నో విధాల పూరడించాను.

కానీ అదృష్టవశాత్తు అసలు విషయం తెలిసింది.

నిన్న మీద మాట్లాడుకుంటుండగా మాధవ్ వచ్చాడు అనుకోకుండా మీమాట లన్నీ విన్నాడు.

ఆ మాటల్లో యమున తనని ప్రేమించిందని తెలిసి పొంగిపోయాడు,గాల్లో తేలిపోయినట్టు నాదగ్గరికొచ్చి చెప్పాడు.

అంటే నేనొక అరాచకం చెయ్యకుండా సుందరాన్ని కలిసి అమ్మా పరంధామయ్య గారిని వాళ్ళమ్మాయిని వెంట పెట్టి కొచ్చాను చాలా కథచెప్పాను కాబట్టే అనిపిలిపోయాను మీద నాకు మంచికాస్త ఇవ్వాలి" అన్నాడు శర్మగారు తమాషాగా

యమున మొహం వెలిగిపోయింది నిగ్గుదొంతరలు అమె చెంపల్ని మంచెన హాలలా మార్చేశాయి.

"అబ్బ! యమునకి అప్పుడే పెళ్ళి కుదిర్చేసిందే" అల్లరిగా అన్నాడు సుందరం,

"యమున సంగతి సరే! సుకన్య గారికెసి చూసు సుందరం బాబూ! నీకే కనిపిస్తుంది" కొంటెగా అన్నాడుమాధవ్.

సుందరంబాబు కాదు నాదలనాలి సుకన్యగారుబాబు సుకన్య అనారి పవరించాడు పరంధామయ్య.

"నిజమేరా మాధవా! మాస్టార్ని కూడా మామయ్యా అని పిలు కేదో మాపో ముహూర్తాలు పెట్టించేస్తాంగా" అన్నాడు శర్మగారు.

"అమ్మాయిల్ని గలవాళ్ళం కాస్త పూసిరి తీసుకోనివ్వండి" నవ్వుతూ అన్నాడు రామ్మూర్తి.

"అన్నట్టు చెప్పడం మరిచాను మాకు పొరకపనుకున్న వారనుకు దొరికారు. వాడి పెళ్ళి సుసంగా చెయ్యాలి అది ఎక్కడ చెయ్యమన్న సరేగానీ కర్చంతా మాది" కచ్చితంగా అన్నాడు శర్మగారు.

"బాగుంది విన్నయంగా అంది దుర్గ,

"అవునమ్మా! నాకు కొంచెంత సంపదుంది మీకు కొంచెంత మంచిమనసుంది అందుకే మనం కలిశాం. నా కోరిక ప్రకారం ఒకే పందిట్లో రెండు మంచపాటు కట్టించి మన పిల్లలకి పెళ్ళిళ్ళు చేద్దాం. ఇందులో మీద విన్నబుచ్చుకోవల్సిందేం లేదు. ఇకనించీ మన మంతా ఒకటే" మనస్ఫూర్తిగా అన్నాడు శర్మగారు.

రామ్మూర్తి కళ్ళు చెమ్మగిల్లాయి. ఆనందంగా చూచింది దుర్గ.

"ఇలాంటి వుత్తమురాలు అందుత్వం ఎంతటి వాళ్ళకి లభిస్తుంది!" అన్నాడు పరంధామయ్య ఆనంద భాష్పాలు కందు వాళ్ళ అద్దుకుంటూ.

"ఆ! అంతలో పొగిడెయ్యకండి, టి మరచయకూడావుంది" గంభీరంగా అన్నాడు శర్మగారు.

"మరచా!" అర్థంలాగట్టు చూశాడు పరంధామయ్య" మీగరవాళ్ళు కుతూహలంగా చూశారు

రామ్మూర్తి కథ చెప్పాడు.

"మెరిగెడ్ ఈ సమాజంలో అందరూ ఇలా పోంటే" పొంగిపోతూ అన్నాడు సుందరం

"సమాజం అంటే ఎవరోకాదు సుందరం మనమే ఎవరికివారే సమాజం మారాలని అనుకోకుండా మనమే ఈ సమాజం అంటూ మననించేమొదలుపెట్టి చేసే ఏపైనా విజయవంతం అవుతుందేమో అన్నాడు శర్మగారు.

"నిజం! నిజం" అనేకారంతా.



"మీద నాకోమాటివ్వాలి"

"ఏమిటి?"

"మీ అమ్మాయి పెళ్ళయ్యే దాకా మాత్రమే మీద సందంచాలు కుదుస్తాడని విన్నాను కాస్త సుకన్యపెళ్ళయ్యాక కూడా మీద పెళ్ళళ్ళ పేరయ్యలాగే వుంటాడా" అన్నాడు శర్మగారు.

"అంటే..."

"కంగారు పడకండి, మీ పేరే పరంధామయ్యే. కాని మీద చేసే పనిమాత్రం పెళ్ళి సంబంధాలు కుదర్చడం."

పరంధామయ్య నవ్వేశాడు.

"అలాగే చూస్తాను ఇకనించీ డబ్బు కోసం కాకుండా లోక కళ్యాణం కోసం చేస్తాను" మనస్ఫూర్తిగా అన్నాడు.

"అంతేకాదు డబ్బు గిట్టుబాటైన అనన్న విషయాలేవైనా నేనూ మీ చుట్టు రికం చేస్తాను" అన్నాడు రామ్మూర్తి.

"మీద నాకోమాటివ్వాలి"

"ఏమిటి?"

"మీ అమ్మాయి పెళ్ళయ్యే దాకా మాత్రమే మీద సందంచాలు కుదుస్తాడని విన్నాను కాస్త సుకన్యపెళ్ళయ్యాక కూడా మీద పెళ్ళళ్ళ పేరయ్యలాగే వుంటాడా" అన్నాడు శర్మగారు.

"అంటే..."

"కంగారు పడకండి, మీ పేరే పరంధామయ్యే. కాని మీద చేసే పనిమాత్రం పెళ్ళి సంబంధాలు కుదర్చడం."

పరంధామయ్య నవ్వేశాడు.

"అలాగే చూస్తాను ఇకనించీ డబ్బు కోసం కాకుండా లోక కళ్యాణం కోసం చేస్తాను" మనస్ఫూర్తిగా అన్నాడు శర్మగారు.

"నిజమేరా మాధవా! మాస్టార్ని కూడా మామయ్యా అని పిలు కేదో మాపో ముహూర్తాలు పెట్టించేస్తాంగా" అన్నాడు శర్మగారు.

"అమ్మాయిల్ని గలవాళ్ళం కాస్త పూసిరి తీసుకోనివ్వండి" నవ్వుతూ అన్నాడు రామ్మూర్తి.

"అన్నట్టు చెప్పడం మరిచాను మాకు పొరకపనుకున్న వారనుకు దొరికారు. వాడి పెళ్ళి సుసంగా చెయ్యాలి అది ఎక్కడ చెయ్యమన్న సరేగానీ కర్చంతా మాది" కచ్చితంగా అన్నాడు శర్మగారు.

"బాగుంది విన్నయంగా అంది దుర్గ,

"అవునమ్మా! నాకు కొంచెంత సంపదుంది మీకు కొంచెంత మంచిమనసుంది అందుకే మనం కలిశాం. నా కోరిక ప్రకారం ఒకే పందిట్లో రెండు మంచపాటు కట్టించి మన పిల్లలకి పెళ్ళిళ్ళు చేద్దాం. ఇందులో మీద విన్నబుచ్చుకోవల్సిందేం లేదు. ఇకనించీ మన మంతా ఒకటే" మనస్ఫూర్తిగా అన్నాడు శర్మగారు.

యమున, దుర్గ అందరికీ కాఫీలు ఇచ్చారు.

అనంతం ఆ ఇంటిలో తాండవం చేస్తోంది.

దుర్గ వంట చేస్తుంటే సుకన్య కూడా వెళ్ళి సాయం చేస్తోంది.

మాధవ్ యమునకేసి అరాధనగా చూశాడు.

అమె కళ్ళు మరింత వాలిపోయాయి.

అనంద తరంగాలు పొంగుతుండగా గదిలోకి వచ్చేశాడు, పెద్దయమునినుంగా నవ్వుకున్నాడు.

పని నిమిషాల తర్వాత.

"మాధవ్! యమున పిలుస్తోంది" అన్నాడు సుందరం లోపల్నించి వస్తూ.

క్షణం కంగారుపడ్డాడు మాధవ్.

"వెళ్ళా అంత కంగారుపడతావేం? వెళ్ళి మగపనులేవో చూడాలి చెప్పుకోండి" అన్నాడు శర్మగారు నవ్వుతూ:

మాధవ్‌కాళ్ళు యమున గదికేసి నడిచాయి.

హాలులోంచి వాళ్ళు మాట్లాడే మాటలన్నీ అమెకి వినిపిస్తూనే వున్నాయి.

సుందరం తనని మాధవ్‌ని ఒంటరిగా మాట్లాడుకోవడం కోసం తను రమ్మన్నట్టుగా మాధవ్‌తో చెప్పడం విన్నాక అమె గుండెవేగం మరింత హెచ్చింది.

మాధవ్ గదిగుమ్మం దగ్గరకొచ్చి ఆగిపోయాడు.

అతని పదర్శనులకోసం ఆతృతగా ఎదురుచూస్తున్న యమున ఆడుగులసవ్వడి ఆగిపోవడంతో కంగారుగా చూసింది గుమ్మంకేసి.

క్షణం ఇద్దరి కళ్ళు కలుసుకున్నాయి మూగగా ఏవేవో మాట్లాడుకున్నాయి.

మాధవ్ మెల్లగా లోనికొచ్చాడు.

అమెతం వారిపోయింది కింపికి

అతను అమె దగ్గరగా వెళ్ళాడు

"యమునా!" అన్నాడు మృదువుగా

"ఆ!" అందామె తన్మయత్వంగా

"మెసీడాంక్స్" గుసగుసగా అమె చెవిలో అన్నాడు మాధవ్

"ఎందుకో?" మధురంగా నవ్వుతూ చూసింది యమున.

"నాగుండెల్లో పొందికగా దాచుకున్న నా దేవి విగ్రహం కన్నెదుటగా వచ్చి అదనని వరాలిస్తూ నా ఎదమీదికి వాలిపోతున్నందుకు

"మాధవ్"

"అవును యమునా! నువ్వంటే నాకు చిన్నప్పటినుంచీ ఇష్టం, ఆ ఇష్టం ఇలా.. అరాధనగా మారుతుందనీ అరాధనని చూసిన ఆ దైవం మనిద్దర్నీ ఏకం చేస్తాడనీ కల్లో సైతం వూహించలేదు" అమె చేతుల్ని పెదవులకి అనించుకుంటూ అన్నాడు మాధవ్

యమున హృదయం శరీరం కూడా అనందంతో పొంగిపోయింది.

"నేనూ అంతే మాధవా! నా హృదయంలో పదిరోజులుగున్న నా స్వామి కోరి నా వెంటకొచ్చి ఇలా పైమైర విస్తుంటే.. ఓహ్ .." అనందంతో అమెకి మాట రావడంలేదు.

"ఇంక దేవిరాంతం నిన్నునాగుండెల్లో దాచుకుంటాను యమునా!" అనేసి పొదివినట్టుగని తన్మయత్వంగా అన్నాడతను.

కాలం స్థంభించినట్టయిందా ప్రేమికులకి,

"మాధవా" హాల్లోంచే పిల్చాడు శర్మగారు

తృళ్ళిపడి ఇద్దరూ దూరం జరిగారు

"ఇంకా అవలేదా మీ గుసగుసలు ఇంక ముందుముందు చాలా రాలం వుంది అప్పుడు సర్కిల్ మాట్లాడుకోవచ్చుముందు భోజనానికిరండి" అల్లరిగా అన్నాడు సుందరం

పకపకలాడారంతా!

సిగ్గుమొగ్గలయిపోయాడు యమున మాధవ్‌లు అనందపు హరివిల్లు విరిసిందా ఇంట.

(సమాప్తం)

సాంఘిక ఆరోగ్య కార్యక్రమాలు — 9

డాక్టర్ ⊕ కబుర్లు

మన దేశంలో ఎక్కువ జనాభాని పీడించే కొన్ని ముఖ్య రోగాల విస్తరణను గురించి గత కొన్ని వారాలుగా తెలుసుకుంటూ వస్తున్నాము కదా!

ఈ వారం మరికొన్ని విషయాలను పరిశీలిద్దాం!

శరీరంలో కొన్ని భాగాలు వికలమవటంవల్ల ఎన్నో విధాలుగా వ్యక్తులు బాధపడుతూ ఉంటారు. అధికార పూర్వకంగా లభ్యమవుతున్న అంచనాల ప్రకారం మన దేశ జనాభాలో 1.8 శాతం వారు వికలాంగులు. ఎన్నో విధాలైన వికలాంగులు ఉంటారు. చేతులు కాళ్ళు సరిగాలేని వాడు కంటిచూపు సరిగాలేనివాడు చెవులు సరిగా వినబడని వాడు మూగవాడు లేక లెక్కలోకి వస్తారు.

మనదేశంలో ఉన్న 120 లక్షల "వికలాంగుల"లో 54 లక్షల మంది (41.6శాతం) చేతులుగాని కాళ్ళుగాని సరిలేని వారని ప్రస్తుత అంచనాలు తెలియజేస్తున్నాయి.

కంటి చూపుసరిగా లేని వారిసంఖ్య 34 లక్షలు (25శాతం) చెవులుసరిగా వినబడనివారు 30లక్షలమంది(దాదాపు 25 శాతం) మూగవారు 17 లక్షల మంది (3.4 శాతం) ఇన్ని రకాల అంగవైకల్యం ఉన్నప్పుడు మనం చికిత్స కోసం ఏ డేర్పాట్లు చేస్తున్నామని చూస్తే చెప్పగా ఏమీ చెయ్యటల్లేదనే తెలుస్తున్నదీ.

జనాభా పెరుగుతూ రావటంవల్ల రోడ్లలో వాహనాలు అధికం అవటం వల్ల, పట్టణప్రాంతాలలో బిచ్చగాళ్లు పెరిగి చుట్టుప్రక్కల పరిశుభ్రత నానాటికీ పోతూ ఉండటంవల్ల నివాసస్థలాలు మీదుస్తూ వస్తున్నవి.

ఆంధ్రపత్రిక పాఠకులకు చక్కటి అవకాశం

కళ్యాణవేదిక

ఉచిత సమాచారం

వధూవరుల సమాచారము ఉచితంగా ప్రతి బుధవారం ప్రకటిస్తాము.

* వధువు / వరునికి సంబంధించిన వివరాలు సమగ్రంగా, అచ్చులో 150 అక్షరాలకు మించనట్లుగా తెలుగులోనే స్పష్టంగా వ్రాసి పంపాలి.
* వధువు / వరుల తల్లిదండ్రులు, సంరక్షకులు తాము యిచ్చు సమాచారము వాస్తవమని, ఎవరికీ కించపర్చే విషయము అందులో లేదని హామీ ఇవ్వాలి.
* సమాచారం పంపేవారి పేర్లు వగైరా రహస్యంగా వుంచబడతాయి. ప్రతి ప్రకటనకు ఒక బాక్సు నెంబరు కేటాయించి, వచ్చిన జవాబులు ఉచితంగానే వారికి సంబంధించిన వారికి నెల రోజుల లోపు పంపడం జరుగుతుంది.

కళ్యాణ వేదిక ఉచిత సమాచార కూపను

పేరు .....

చిరునామా .....

..... పిన్‌కోడ్

ఫ్రానికి ఆంధ్రపత్రిక ఏజెంటు సంతకం .....

విపుల భారతం

దేవీభాగవతం

ఇటీవల హర్యానా లోక్‌దళ్ మంత్రివర్గంలోకి తీసుకొనబడిన అవతార్ సింగ్ భడనాగారు నెలకు ఒక్క రూపాయి జీతం చొప్పున తీసుకుని చాలా నిజాయితీ ప్రదర్శిస్తున్నారట. అయితే తెరవెనుక కోట్లు గడించడానికి ముఖ్యమంత్రి దేవీలాల్‌గారు ఆయన కుటుంబ సభ్యులకు ఇచ్చిన అవకాశాలు తక్కువకుంటే దేవీలాల్‌గారి నిజాయితీపాలన వట్టిదా అర్థమౌతాయి. ఆర్నెల్లక్రిందట అవతార్ సింగ్‌గారి కుటుంబం కష్టాల్లో చిక్కుకున్నది. ఆయన సోదరుడు కర్తార్‌సింగ్ భడనాగారు లక్షలాది రూపాయలు ఎగవేసిన అక్రమం పన్ను కేసులో చిక్కుకున్నారు. హరీదాబాద్‌నుంచి అసెంబ్లీకి పోటీ చేయడానికి అవతార్‌సింగ్‌కు అంతకుముందు కాంగ్రెస్ (ఐ) టిక్కట్టు నిరాకరించారు. ఈ చిక్కుల్లో ఉండగానే పొరుగు హరీదాబాద్ పట్టణంలో ఒక బహిరంగసభలో సాక్షాత్తు ముఖ్యమంత్రి దేవీలాల్‌గారికి అవతార్‌సింగ్ రు 2 లక్షల పదును బహూకరించి లోక్‌దళ్‌కు విధేయత ప్రకటించడంతో ఆ కుటుంబం వాతావరణం మారిపోయింది. కొద్ది నెలలు దాటాక ఏ ఎన్నికలోనూ పోటీచేయకుండానే ఇంచక్కా అవతార్‌సింగ్ మంత్రి అయి కూర్చున్నారు, తనకిలాగు గుజార్ నాయకుడిగా చూసినందుకాగ దానికి బదర్‌పూర్, సమల్కాంలో "సమ్మేళనాలు" నిర్వహించడానికి అవతార్ సింగ్ ఇప్పుడెట్టి కొద్ది లక్షల మొత్తం కూడా త్వరలోనే అయనకి మంత్రిపదవి కెప్పిపెట్టింది, కర్తార్‌సింగ్‌పై అక్రమంపన్ను ఎగవేత కేసు మరుగునపడజేసే కాదు, జనవరి 10న కోట్లాదిరూపాయల విలువచేసే రెండు గనులలో రాయితీలు కర్తార్‌సింగ్‌కు దుంజాడుచేయడంతో భడనా కుటుంబానికి మరో విజయం లభించింది. రాయితీలు కల్పించాలన్న కర్తార్‌సింగ్ పెట్టుకున్న దరఖాస్తుపై రాష్ట్రప్రభుత్వం తన నిర్దిష్ట వైఖరిని మార్చుకుని మరీ రాయితీలు కల్పించింది. అతనికి రాయితీలకల్పించిన హరీదాబాద్ జిల్లాలోని అనంగ్‌పూర్, పాలీ గ్రామాలలోని రెండు గనుల్లో రోజుకు సు. 2 లక్షలనుంచి 3 లక్షల విలువ మేరకు సిలికా ఇసుకలభిస్తుందని గనిపరిశ్రమవర్గాల వారంటున్నారు. ఈ లీజు 10 సంవత్సరాలు. అంటే కర్తార్‌సింగ్‌గారి కుటుంబానికి వచ్చే ఆదాయమెంతో ఏన్నిలక్షలో తెలుసుకోవచ్చును.

ఈ రాయితీలు ప్రభుత్వ సంస్థకు ఇవ్వాలని కేంద్ర ఉక్కు, గనుల, బొగ్గు మంత్రిత్వశాఖ నిర్ణయించిన నేపథ్యంలో కర్తార్‌సింగ్ ఇది పొందగల్గాడు మరి! అనంగ్‌పూర్, పాలీలో ప్రైవేటు కాంట్రాక్టర్ల నుండి రాష్ట్రప్రభుత్వ సంస్థ హిందుస్తాన్ మినరల్స్ లిమిటెడ్ (హెచ్.ఎమ్.ఎల్) స్వాధీనపర్చుకొనాలని కేంద్ర ఉక్కు, గనులశాఖ నిర్దేశించింది. రాయితీలు కల్పించాలని హెచ్.ఎం.ఎల్, కేంద్ర పరిశ్రమలశాఖను కోరింది కూడా. దానిపై కర్తార్‌సింగ్‌గారు కోర్టులో సవాలు చేశారు. అప్పుడు కర్తార్‌సింగ్ పైఖరిని వ్యతిరేకించిన రాష్ట్రప్రభుత్వం 88 సెప్టెంబరు 27న మనసు మార్చుకొనడంతో హర్యానా అడ్వకేట్ జనరల్ సి. మహాంతగారు ఆ హక్కు కర్తార్‌సింగ్ భడనాకే ఉన్నదంటూ కోర్టులో వాదించారు. పరిశీలించి తీర్పు కర్తార్‌సింగ్‌కి అనుకూలంగా రావడంతో పరిశ్రమలశాఖ జనవరి 10న అయనకే ఆ గనులు లీజుకిచ్చింది. హర్యానాలో రాజకీయవాదులకీ, గనుల యజమానులకీ సంబంధాలు గట్టివే. సంవత్సరంపాటు ముఖ్యమంత్రి పదవిలో ఉన్న బన్సీలాల్‌గారు వలు వనుల లీజులు రద్దుచేసి ఆ ధనికవర్గపు మద్దతును కోల్పోయారు కూడా. ఏమయితేనేం కేంద్రంలో రాజీవ్ గాంధీ అవినీతి ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోస్తున్న దేవీలాల్‌గారు తన పదవి పదిలంకోసం చేయకూడని పనులు చేస్తున్నారని చెప్పడం తప్పకాదేమో! ఇంతకీ పార్టీ విధాయించి మంత్రిపదవి కొట్టేసినీ, అదీ చెక్కుచెదరని పార్టీ సభ్యుడు కాకుండా, లీసుకుంటున్న నెల జీతం ఒకే ఒక రూపాయి వెనుక అసదాశయ ఇదన్నమాట!

శ్రీమతి శతపతిరాజకీయం

ఏ కాంగ్రెస్‌రాష్ట్రం చరిత్రచూసినా ఏమున్నది గర్వకారం అనమ్మతి ధ్వజం తప్ప- అన్నట్టు ఒరిస్సాలో కాంగ్రెస్(ఐ) అసమ్మతివాదులంతా చేయి చేయీ పట్టుకుని మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపతిగారి నాయకత్వంలో ముందుకుకుదుతున్నారట. శ్రీమతి శతపతిగారికి అవమర్యాద సంగతి విదితమే. అప్పుడే అవిరగారి నివాసంలో మూడు సమావేశాలు కాంగ్రెస్ శ్రేణులు కూడా గాయట. ఇద్దరు పి.సి.సి. అధ్యక్షులతో సహా 11మంది పేజాల్లో పార్టీ నాయకులు కూడా కూలంకాదని ఇటీవల ఢిల్లీలో పి.సి.సి(ఐ) అధ్యక్షుడు శ్రీనివాస్ తాను అనుచినదరిమిలా ఆ రాష్ట్ర కాంగ్రెస్‌వాదుల్లో ముకారత్వం, అలాంటి ప్రకటించాయింది. ఒకప్పటి అసమ్మతివాద నాయకుడయిన లెంకాగోగా వెల్లడ్డ రాష్ట్రముఖ్యమంత్రిగా చేయడానికి ఒత్తిడి చేయడంద్వారా పరిపక్వతగల పార్టీ నుంచి నిష్క్రమించిన అసమ్మతివర్గీయుడు, వారి నాయకుడైన నవీన్ పట్నాయక్ ఇప్పుడు కె.సి. లెంకానుదుయ్యబడుతున్నారట. లెంకాతో దనివారంబున్నాడు. ఇటీవలవరకూ ఉభయవర్గాలతోనూ సక్రమంగా మెలగిన కె.సి. లెంకాకాదు ఇటీవలు ఢిల్లీ పత్రికాగోష్ఠిలో నాయకత్వం పై కూలం కాదని ప్రకటించడంలో అసమ్మతివాదుల ఆశలు ఒడిపోయాయి, దాంతో ఇక వేరే మార్గంలేక బసంత్‌కుమార్ మిశ్రా లోని గట్టి అసమ్మతివాదులంతా శ్రీమతి శతపతివెనుక నడవాలనుకున్నారట. ఇదిలా వుండగా ఇటీవల పార్టీ ప్లీనరీ సమావేశానికి అప్రతిరోధ గోవిందప్రధాన్ అనే అసమ్మతివాది మాటగా పి.సి.సి(ఐ) లెంకాకు ఒకలేఖ రాశారట. తనను సమావేశానికి పిలవని విషయాన్ని రిష్టుడు. అంటేకాదు ముఖ్యమంత్రి జె.బి. పట్నాయక్, కె.సి. లెంకా ఒకానొకసభా సభ్యత్వానికు రాజీనామా ఇచ్చి ఆయా నియోజకవర్గాల్లో తనపై ఏ చేయాల్సిందిగా కూడా ప్రధాన్ సవాలు విసిరారు. తను ముగ్గురి (లెంకా, పట్నాయక్, ప్రధాన్) అస్తుం వివరాలు విచారణకు ఒక కమిషన్ నియమించాలని అంతకుముందు ప్రధాన్ డిమాండు చేసివున్నారు. శ్రీమతి శతపతి ఇంట్లో జరిగిన మూడు సమావేశాల్లో చివరి సమావేశానికి ప్రధాన్, మరో ఇద్దరు పి.సి.సి అధ్యక్షులతోసహా ఏడుగురు కాంగ్రెస్(ఐ) నాయకుల్యాలు హాజరయ్యారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే జె.బి. పట్నాయక్‌ను వదిలి వారి దాడులు కె.సి.లెంకాపై సంధించారట. ఏదివైనా ఇటీవల అసమ్మతివాదుల పునరేకీకరణ శ్రీమతి శతపతిగారికే లాభం అని, అమెకళ్ళు పి.సి.సి (ఐ) అధ్యక్ష పదవిమీదనున్నాయని ఇక్కడి రాజకీయవ

మండల ప్రజా పరిషత్
ములుగు, మెదక్ జిల్లా
నెం. సి 9//1988-89
తేది : 12-1-1989

టెండరు నోటీస్

మండల ప్రజా పరిషత్ ములుగు నకు 1988-89 సంవత్సరమునకు జనరల్ మరియు విద్యా విభాగమునకు కావలసిన స్టేషనరీ సరఫరా చేయుటకు ప్రఖ్యాతిగాంచిన సంస్థలనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు స్వీకరించు ఆఖరు తేది 27-1-89 మధ్యాహ్నము 3గం.లు. టెండర్లు అదేరోజు మధ్యాహ్నము 4గంటలకు టెండరుదార్ల సమక్షంలో, మండల అభివృద్ధి అధికారిచే తెరవబడును. టెండరు షెడ్యూళ్ళ కొరకు రు.15/- జనరల్ విభాగమునకు చాలానుద్వారా లేక డి.డి. రూపములో గాని జమచేసి తేది 25.1.1989 లోగా పొంద వచ్చును. టెండరు షెడ్యూలులో రు. 500/- మం.అ.అధికారి పేర జమచేసి జతపరచవలెను.

ఏదేని ఒక టెండరును గాని లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకుగాని లేదా రద్దు పరచుటకుగాని మండల అభివృద్ధి అధికారిగారికి హక్కు కలిగి యుండును.

మండల అభివృద్ధిఅధికారి,
మం. ప్ర. ప. ములుగు

మిలిటరీఇంజనీర్ సర్వీసెస్

సికింద్రాబాదు వద్ద ఏ.జి.ఇ.బి/అర్ (ఎన్)నం.2. ఏరియానందు తాత్కాలిక పనులకోసం టెర్మ్ కాంట్రాక్టు నకు తగిన తరగతి కంట్రాక్టర్లనుండి దరఖాస్తులు 28-1-89 వరకు గ్యారిసన్ ఇంజనీర్ (నార్త్) 35 అలెన్ బై పైస్, సికిందరాబాద్ - 500985 వారిచే కోరబడుచున్నవి. అంచనాలరీదు రూ. 5లక్షలు. దరావత్తు సొమ్ము రు. 7,500/- ఇతర వివరాలకు ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 683 (2233) 88

మిలిటరీఇంజనీర్ సర్వీసెస్

డి.అర్.డి.ఎల్ హైదరాబాద్‌వద్దగల 'L' రూపంలో గల భవనమునకు మార్పులుచేర్పులు చేయుటకై టెండర్లు కోరిచేయుటకు అర్హతగల కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులు 30-1-89నాటికి గారిసన్ ఇంజనీరు(పి) (ఐ)అర్&డి చంద్రాయణగుట్ట, హైదరాబాద్ వారిచే కోరబడుచున్నవి. అంచనా విలువ రు. 10లక్షలు (ఎం.ఇ.ఎస్. షెడ్యూలులో నమూనాగా) ఎంఇఎస్ వద్ద శాశ్వత ధరావత్తు సొమ్ము లేని కాంట్రాక్టర్లకు ధరావత్తు సొమ్ము రూ. 13,250/- ఇతర వివరాలకై 18-1-89 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 683(2241)88

విధ్వంసకాండకు గురైన బాధితులను ఆదుకోండి

కింగనపల్లి, జనవరి 22:

విజయవాడ ఎమ్మెల్యే శ్రీ రంగా హత్యానంతరం యిటీవల రాష్ట్రంలో జరిగిన విధ్వంసకాండకు కారకులైన దోషులను, రంగా హత్యకు కారకులయిన వారిని అరెస్టుచేసినా, జరిగిన అల్లర్లపై సి.బి.సి.ఐ.డి.చేత దర్యాప్తుకు ముఖ్యమంత్రి శ్రీ రామారావు తదేశాలిచ్చినప్పటికీ శ్రీరంగా సతీమణి శ్రీమతి రత్నకుమారి నిరాహారదీక్ష బూనటం సబబుకాదని గాళ్లదిన్నె మండలాధ్యక్షుడు శ్రీ సి. ఉమామహేశ్వర్ గాళ్లదిన్నె దేశం మండల అధ్యక్షుడు శ్రీ కె. దారిరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

విజయవాడలో జరిగిన విధ్వంసకాండ వెనుక దాగివున్న దుష్టశక్తులపై లోతైన విచారణ జరిపినప్పుడు శ్రీరామారావు నియమించారని యిప్పటికైనా శ్రీమతి రత్నకుమారి దీక్ష విరమించాలని వారు విజ్ఞప్తిచేశారు.

బాధితుల నాదుకునేందుకు శ్రీ రామారావు 50కోట్లు విడుదల చేయాలని కేంద్రాన్ని కోరగా, కంటితుడుపు చర్యగా 50లక్షలు మాత్రం యిచ్చారని అందువల్ల వెంటనే 50కోట్లు విడుదల చేయాలని వారు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. (కం)

ముద్దాయి అరెస్టు

బద్వేలు, జనవరి 22:

గోపవరం మండలం పడకల వారిపల్లె పంచాయతీ లోని బి.వి.ఆర్, కళాశాల ఆవరణలో గత నెలలో జరిగిన హత్య కేసు లోని ముద్దాయి వెంకట సుబ్బారెడ్డిని చిన్న యరసాల వద్ద అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచి రిమాండుకు పంపినట్లు బద్వేలు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పి. వాసుదేవ రెడ్డి తెలిపారు. ఈ హత్యకు కుటుంబ తగాదాలు కారణమని సి.ఐ. తెలిపారు. (కం)

పనిచేయని టెలిఫోన్లు

దర్శపురం, జనవరి 22

చెన్నకొత్తపల్లి ఎకానామిక్ మండల కేంద్ర మయినప్పటికి. లక్కచెడుస్న టెలిఫోన్లు మాత్రం "మేము రోజు పని చేయం"-అని మొరాయిస్తున్నా యని ప్రజలు అన్నారు.

ఇక్కడున్న టెలిఫోన్లు నెంకు యిరవై దినాలు సరిగా పనిచేయవట. కరెంటు లేకపోతే యిక అంతే సంగతులని "కరెంటు పాలే టెలిఫోన్ కట్" అని వినియోగదారులు వాపోతున్నారు.

అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని సక్రమంగా ఫోనులు పని చేసేలా చూడాలని వాడుకోరుతున్నారు. (కం)

కార్యాలయం మార్పు

హైదరాబాద్, జనవరి 22:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హార్టికల్చరింగ్ డైరెక్టరేట్ కార్యాలయాన్ని న్యూ ఉస్మానగంజ్ నుంచి మార్చినట్లు తెలియచేశారు. ఇక ముందు ప్రభుత్వ కార్యాలయ సముదాయం బాగ్లింగంపల్లి కాచిగూడ క్రాస్ రోడ్, 3వ అంతస్తు, 'సి' బ్లాక్, టాంక్ బండ్ రోడ్డు, హైదరాబాద్-29ని సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

పైలర్స్ సంక్షేమ సంఘం

ఆదోని, జనవరి 22

ఆదోని పట్టణములోని పైలర్సు ఇటీవల చనిపోయిన శ్రీ కె. మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన సమావేశమై ఒక సంతాప సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. యం.యల్.ఎ. శ్రీ రాయచోటి రామయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షులు శ్రీ దేవసెట్టి ప్రకాష్ ఆహ్వానం పలికారు. శ్రీ దాసిగుంట్ల సోమశేఖర్, శ్రీ అంజినప్పగారి, శ్రీ అల్. మహమ్మద్ జాన్ తమ సమస్యలను గురించి ప్రసంగించారు. (సం)

నీరు సక్రమంగా అందడంలేదు

మిర్యాలగూడా జనవరి 22:

నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఎత్తిపోతల పథకాల క్రింద ఉన్న అచ్చంపేట మండలానికి నీరు సక్రమంగా అందటం లేదని పేమంపల్లి మండల తెలుగు యువత అధ్యక్షుడు శ్రీ ఎన్. యాదగిరి రెడ్డి అన్నారు. ఈనెల 18న యువత సత్యవల్లి సమావేశంలో అచట పూర్తయిన ఎత్తిపోతల క్రింద పదిరోజులు నీరు ఇచ్చి పదిరోజులు నీరుబంద్ చేస్తున్నారని, దీనివల్ల రైతులు అనేక ఇబ్బందులు పడవలసి వస్తున్నదని. అయ కట్టు ప్రాంతంలో పైపులకిచ్చే నీటి విధానాన్ని ఎత్తి పోతల క్రింద కూడా అమలుపరచాలని అయన కోరారు.

ప్రముఖ తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యుడు శ్రీఎల్. నర్సింగ్‌రావుగారి అకాల మరణానికి సమావేశం శ్రద్ధాంజలి ప్రకటించి రెండు నిముషాలు మౌనం పాటించింది. (సం)

గాలివీడు మండల అభివృద్ధి

కడప, జనవరి 22 :

గాలివీడు మండల అభివృద్ధి అధికారి ఆ మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి వివరిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద దిగువ గొట్టివీడు, దేవగుడివల్లి, చిన్నమండెం పరమటికాన గ్రామాలనుండి దాదాపు 247 మంది లబ్ధదారులను ఎంపిక చేయడం జరిగిందని వీరికి దాదాపు 9.49 లక్షల రూ. విలువగల బండ్లు, ఎద్దులు, బుట్టలల్లుటకు మరియు పట్టు పరిశ్రమకు కావలసిన పరికరములు త్వరలో సంపిణీ చేయడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి శ్రీ యస్. మునిస్వామిరాజు వివరించారు.

షెడ్యూలుకులాల కార్యాచరణ పథకం క్రింద కరిబండ గ్రామం నుండి 25 మంది హరిజన కుటుంబాలను ఎంపికచేయడం జరిగిందని వారికి దాదాపు 1.39 లక్షల రూపాయలవిలువగల ఆస్తులను త్వరలోనే పంపిణీ చేయనున్నట్లు అయన తెలిపారు. పాస్మా పథకం క్రింద చిగురగొట్టి వీరు, వందాడి, మట్లూరు, లోనమాల, చిన్నమండెం హరిజన వాడలలో వ్యవసాయ బావులను త్రవ్వనున్నట్లుఅయన తెలిపారు. ఎస్.ఆర్.ఇ.పి సామాజిక సామాజిక అడవుల పెంపకం పథకం క్రింద రెడ్డివారిపల్లె గ్రామానికి చెందిన 40 కుటుంబాల వారికి నిమ్మ, జామ, సపోట మొక్కలను వారి యిండ్లలో నాటుటకు యివ్వడం జరిగిందని అలాగే దిగువగొట్టివీడు గ్రామానికి చెందిన 16 మంది హరిజనులకు ఒక్కొక్కరికి 40 మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపాడు. జడ్. హెచ్.టి. సి. సామాజిక అడవుల పెంపకం క్రింద 1393 మామిడి మొక్కలను దిగువ గొట్టివీడు, వందాటి, మట్లూరు, సాకి బండ గ్రామాలకు చెందిన 25 మంది హరిజన కుటుంబాల వారికి 29 ఎకరాలలో నాటుటకు పంపిణీ చేసినట్లు అయన తెలిపాడు.

87-90 సంవత్సరంలో సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద దేశాపురం, పొలిమేరపల్లి, పడమటికోన గ్రామాలను పాస్మా పథకం క్రింద పడమటికోన, కరిబండ, సావిబండ, చిన్నమండెంగ్రామాలను అలాగే షెడ్యూల్‌కులాల కార్యాచరణ పథకం క్రింద పడమటికోన, లోనమాల, మట్లూరు, వందాడి మొదలగు గ్రామాలను ఎంపికచేశామని ఈ గ్రామాల లబ్ధిదారులకు జీవనోపాధి మెరుగు పరచుటకై, ఎద్దులు, బండ్లు, గొర్రెలు చిన్నచిన్న వ్యాపారము చేపట్టుటకు ఆర్థిక సహాయం అందచేయబడుతుందని మండలాభివృద్ధి అధికారి తెలిపారు. (వి)

ట్రాఫిక్ నేరంపుకునిరసన ధర్నా

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 22:

జంటనగరాలలో ట్రాఫిక్ పోలీసుల జులుం ఇటీవల కాలంలో మరీ పెరిగిపోయిందని అందుకు నిరసనగా యువజన కాంగ్రెస్సు నాయకులంతా పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపట్టనున్నారని యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ పి. సుధీర్ కుమార్ తెలిపారు.

సచివాలయం వద్ద కాంగ్రెస్సు కార్యకర్తలు నిరసన దీక్ష చేస్తున్న శిబిరంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీ సుధీర్ పైవిధంగా అన్నారు.

శ్రీమతి రత్నకుమారి దీక్షలో ఉన్నంతవరకు తాము కూడా దీక్షలో ఉంటామని అయన పేర్కొన్నాడు.

గత తొమ్మిది రోజులుగా సచివాలయం వద్ద నిరసన దీక్షలో కూర్చున్న కార్యకర్తలు శ్రీయులు పి. వి. రాఘవరెడ్డి శ్రీమన్నారాయణ సయ్యద్ నసీర్‌ఖాన్ ఐదుగు 8 కేజీల చరకు పడిపోయిందని అయన వివరించాడు.

శ్రీ రంగాహత్యలో ముద్దాయిలు ఎవరో తేలాలంటే తప్పనిసరిగా సిబిఐ దర్యాప్తు కావాలని అయన డిమాండ్ చేశాడు.

ఆదివారంనాడు విజయవాడ, రాజమండ్రి పట్టణాలలో పర్యటించేందుకు యూత్ కాంగ్రెస్(ఐ) అధ్యక్షులు శ్రీ ముకుల్‌వాస్నిక్ రామన్నారని 8గంటలకు నగర కాంగ్రెస్ కార్యకర్తలంతా పెద్దఎత్తున తరలివచ్చి ఆయనకు విమానాశ్రయంలో ఘనస్వాగతం ఇవ్వవలసిందిగా శ్రీ సుధీర్‌కుమార్ కోరాడు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు

